



# 8-1


# తేవిమారావార్

8-1

తేవిమారావార్

THIRUVAIMOZHI 8-1
TEVIMARAVAR

AVATHARIKA PASURAM 1










# 8-1 AVATHARIKA

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR








7-6-2023

NITYASURULU







## 8-1-1

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

*1. తేవిమారావార్ తిరుముగళ్పూమి, ఏవ మర్ట్రు అమరర్ ఆట్శెయ్వార్,
మేవియ ఉలగమ్ మూన్ఱు అవై ఆట్చి, వేణ్డు వేణ్డు ఉరువమ్ నిన్ ఉరువమ్,
పావియేన్ తన్నై అడుకిన్ఱ, కమలకణ్ణదు ఓర్ పవళ వాయ్ మణియే,
ఆవియే అముదే అలైకడల్ కడైన్ద అప్పనే, కాణుమాఱరుళాయ్॥ 3671

"పర్యంక విద్య" అంటే ఏమిటి? మనకందరికీ ప్రాణాధారం గాలి అయితే ఆళ్వార్ల పంచప్రాణాలేమిటి?!

తి.మొ.(8-1) తేవిమారావార్ అవతారిక: "ఈ తి.మొ.లో స్వామి నమ్మాళ్వార్లు శ్రియఃపతి తమను ఇంకనూ అనుగ్రహించలేదని ఆ స్వామి యొక్క సర్వేశ్వరత్వాన్ని, ఆశ్రితపారతంత్ర్యాన్ని సందేహించగా, పరమాత్మ తనయందు ఆళ్వార్లకు విశ్వాసం కలిగేలా తన చేష్టితములను చూపించగా వారు నిస్సందేహులై సర్వేశ్వరుని యొక్క గుణానుసంధానం చేసారు."
తి.మొ.(8-1-1) పాశురంలో "(నీవు) పట్టమహిషులైన శ్రీదేవి భూదేవి తాయార్లతోనూ, (నీవే) నియమించిన నిత్యసూరులు, మిగిలిన కైంకర్యపరులతోనూ (కూడి ఉన్నావు), (నీచే) పరిపాలింపతగినవి అయిన ముల్లోకాలు అమరి ఉన్నాయి, (ఆశ్రితుల ప్రార్థనలకు) అనుగుణంగా రూపములు ధరించిన తిరుమేనులు కలవాడవు, పాపినైన నన్ను (ఇంకనూ అనుగ్రహించక) బాధిస్తున్న పద్మ సదృశ తిరునేత్రములు కలవాడా! సాటిలేని పగడము వంటి అధరములు కలవాడా! శ్రమహరమైన మణి వంటి ప్రకాశం కలవాడా! నా ప్రాణభూతుడా! అమృతము వలె భోగ్యభూతుడా! తరంగించే సముద్రాన్ని చిలికిన ఓ స్వామీ! (ఇకనైనా నేను నిన్ను) దర్శించే విధంగా కృప చేయుమా!" అంటూ ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

PICS CREDIT
ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





# 8-1-2








# THIRUVAIMOZHI
# 8-1 TEVIMARAVAR

2. కాణు మాఱు అరుళాయ్ ఎన్నెన్తే కలజ్గి। కణ్ణనీర్ అలమర। విసైయేన్
పేణుమారెల్లామ్ పేణి। నిన్ పెయరే పిదర్రు మాఅరుళెనక్కన్నో।
కాణు మాఅరుళాయ్ కాకుత్తా కణ్ణా। తొణ్డనేన్ కల్పకక్కనియే।
పేణువార్ అముదే పెరియ తణ్ పునల్ శూళ్ పెరునిలమ్ ఎడుత్త పేరాళా॥ 3672

ప్రాప్తమయిన వారి విషయంలో ఎలా ఉంటాము? మనసుపడిన (ఇష్టపడిన) వారి విషయంలో ఎలా ఉంటాము?!


తి.మొ.(8-1-2) పాశురంలో "నీ దర్శన భాగ్యాన్ని అనుగ్రహించు అంటూ అంటూ కలతచెంది కన్నీరు ప్రవహించునట్లు పాపినైన నేను ఆశపడతగిన అన్ని విధాలచేత ప్రయత్నం చేసి నీ తిరునామములనే జల్పించునట్లు నన్ను అనుగ్రహించావే (కానీ దర్శనం మాత్రం లభించలేదే)అయ్యో!... కాకుత్సుడా(రామా)! కృష్ణా! చపలుడనైన నాకు కల్పవృక్షము యొక్క ఫలము వంటివాడా! ఆశ్రయించినవారికి అమృతము వలె భోగ్యభూతుడా! గొప్పదైన చల్లనైన జలముచే చుట్టబడిన (ప్రళయార్ణవంలో మునిగిన) విశాలమైన భూమిని ఎత్తిన గొప్పవాడా! నిన్ను సేవించే భాగ్యము అనుగ్రహించవయ్యా!" అంటూ పరితపిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(8-1-3) పాశురంలో "నిన్నెత్తుకున్న గొప్పవాడైన నందగోపునికి భోగ్య ప్రాణభూతుడైన చిన్నవాడా! యశోదమ్మ దగ్గరకు చేరి గొప్పదైన ఆనందాన్ని ఇచ్చేవాడా! (గోప)కులమునకే గున్నేనుగు వంటివాడా! దాసుడనైన నాకు (పొంద శక్యం కాని) గొప్పస్వామి  అయినవాడా! యుద్ధ కణ్డూతి కల హిరణ్యుని శరీరాన్ని రెండుగా చీల్చుటకు శ్రీహస్తమందున్న గోళ్ళనే ఆయుధములుగా చేసిన నా (కరుణా) సముద్రమా! నీవిప్పుడు తగినటువంటి సాటిలేని దివ్యమఙ్గళ తిరుమేనితో వేంచేయడం లేదు! (ఆపదలో ఉన్న నన్ను రక్షించకపోతే ఇక) నీ భక్తులు ఎలా విశ్వసిస్తారు?" అంటూ ఆవేదన చెందుతున్నారు ఆళ్వార్లు.

## PASURAM 2,3

## 8-6-2023

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**













## 8-1-3



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

3. ఎడుత్త పేరాళన్ నన్దగోపన్ తన్। ఇన్నుయిర్ శిఱువనే। అశోదైక్కు
అడుత్త పేరిన్బ క్కుల ఇళఞ్జిఱువనే। అడియనేన్ పెరియ అమ్మానే।
కడుత్తపోర్ అవుణన్ ఉడల్ ఇరుపిళవా। కై ఉగిర్ ఆణ్డ ఎమ్ కడలే।
అడుత్తతు ఓర్ ఉరువాయ్ ఇన్ఱు నీవారాయ్। ఎఙ్గనమ్ తేఱువర్ ఉమరే॥ 3673

**PICS CREDIT** ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

THIRUVAIMOZHI 8-1
TEVIMARAVAR

PASURAM 10,11

8-1-10










10. తాళ్ కళై ఎనక్కే తలైత్త లైచ్చిఅప్ప తన్ద। పేరుదవి కైమ్మాఱా।
తోళ్ కళై ఆరత్తழువి ఎన్నుయిరై। అఱవిలై శెయ్దనన్ శోతీ।
తోళ్ కళాయిరత్తాయ్ ముడికళాయిరత్తాయ్। తుణై మలర్ కణ్గళాయిరత్తాయ్।
తాళ్ కళాయిరత్తాయ్ పేర్ కళాయిరత్తాయ్। తమియనేన్ పెరియ అప్పనే॥ 3680









8-1-11





*11. పెరియ అప్పనై పిరమనప్పనై। ఉరుత్తి రనప్పనై। మునివర్క్కు
ఉరియ అప్పనై అమరరప్పనై। ఉలకుక్కోర్ తని అప్పన్ తన్నై।
పెరియవణ్ కురుకూర్ వణ్ శడకోపన్। పేణిన ఆయిరత్తుళ్ళుమ్।
ఉరియ శొల్ మాలై యివైయుమ్ పత్తి ఇవర్ట్రాల్। ఉయ్యలామ్ తొణ్డీర్ నఙ్గట్కే॥ 3681

**12-6-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

తనకై పరితపిస్తున్న ఆళ్వార్లను పరమాత్మ అనుగ్రహించాడా!? ఇవన్నీ వింటే మాకేంటి అంటారా!??


తి.మొ.(8-1-10) పాశురంలో "ఓ తేజోరూపుడా! నీ దివ్య శ్రీపాదపద్మములను (ఎంతోమంది ప్రాజ్ఞులుండగా) నాకే పైపైన పరిపూర్ణంగా అనుగ్రహించిన గొప్ప ఉపకారమునకు ప్రత్యుపకారముగా చేతులారా నా ఆత్మను ఆలింగనం చేసుకుని నీకే అనన్యార్హంగా అయ్యేలా సమర్పించాను. వేల భుజములు, అనేక కిరీటములు, చేరి ఉన్న జంట పుష్పముల వంటి వేల తిరునేత్రములు, అనేకములైన శ్రీపాదపద్మములు, వేల తిరునామములు కలవాడా! ఒంటరివాడనైన నాకు మహోపకారుడా!" అంటూ పరాత్పరుని నిర్హేతుక కృపకు ఆత్మసమర్పణ ద్వారా కృతజ్ఞతానివేదనం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(8-1-11) పాశురంలో "ఓ భక్తులారా! గొప్ప ఉపకారకుడు, బ్రహ్మకు ఉత్పాదకుడు, రుద్రునికి కూడా నిర్వాహకుడు, ఋషులకు దగ్గరైన ఉదారుడు, దేవతలకు ప్రభువు, సమస్తలోకములకు సాటిలేని స్వామి అయిన సర్వేశ్వరుని విషయమై, గొప్ప సంపద కల ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులు పరమోదారులైన శ్రీమత్ శఠకోపమునులు ప్రేమతో అనుగ్రహించిన వేయి పాశురాలలో తగిన శబ్ద సందర్భము కల ఈ పది పాశురములు వలన మనకు ఉజ్జీవనము కలుగును" అంటూ ఫలశ్రుతిని కృప చేసారు స్వామి నమ్మాళ్వార్లు.

**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**





యతిరాజనాథవల్లి గోష్ఠి
8-2
నజ్గళ్
8-2
నజ్గళ్

# BOMMALA NALAYIRAM






**PIC'S CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR**




**తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం**



# THIRUVAIMOZHI 8-2 NANGAL




8-2 AVATHARIKA

తల్లితో చెప్పట్లేదు సరే, మరి చెలులతో చెప్పవచ్చు కదా!! నాయిక గాజులన్నీ ఏమైపోయాయి?! ఎక్కడికి చేరాయి?!

తి.మొ.(8-2) నఙ్గళ్ వరివళై అవతారిక: "సర్వజ్ఞుడైన సర్వేశ్వరుడు తమకింకా ఫలమివ్వక పోవడానికి కారణం - తమకు సంసారమందు రుచి ప్రధానంగానూ, భగవద్విషయమందు స్వల్పంగానూ ఉన్నట్లుగా స్వామి భావిస్తున్నట్లు తలచిన ఆళ్వార్లు.. భగవద్విశ్లేష కారణంగా సక్తమై, పిరాట్టి అవస్థను పొంది, తమకు భగవదితరముల యందు ఆశలేదని స్పష్టం చేస్తూ, ఈ తి.మొ.లో పరాఙ్కుశ నాయికగా తమ చెలులతో సంభాషిస్తున్నారు"


తి.మొ.(8-2-1) పాశురంలో "అందమైన గాజులు ధరించిన మన సఖులారా! క్రూరదృష్టి కల గరుడాళ్వార్లను నడిపించు సారథియైన మన స్వామి వేంకటాచలపతిని గురించి ఆశపడి వెళ్ళి, నా కంకణములు జారిపోయి, సౌందర్యం పోగొట్టుకుని, విశాలమైన వక్షోజాలు వివర్ణమై, శిథిలమై పోతున్న నేను.. మన శత్రువులు (తల్లులు) ముందు బిడియపడి, మీకు నేను చెప్పవలసిన ఒక మాటను గురించి ఆలోచిస్తూ ఏ విధంగానూ తెలుపలేక పోతున్నాను" అని చెప్తున్నారు పరాఙ్కుశ నాయిక.

తి.మొ.(8-2-2) పాశురంలో "నా స్నేహితులారా! మీరు వచ్చి ఒకటి కోరి (నన్ను ఏదైనా అడిగి) పొందదగిన వారైనప్పటికీ, మీకు కూడా ఇప్పుడు ఈ అవస్థను చెప్పే విధమును తెలియలేకున్నాను అయ్యో! నేను పాపాత్మురాలినే!... దర్శనీయమైన పద్మ సదృశ తిరునేత్రములు కలవాడు, (నా గుణముల) అపహారి, నిత్యసూరి నిర్వాహకుడు, మన స్వామిని చూస్తే (వాని వద్దకు) చేరిన కంకణములు, గుణపూర్తిని తిరిగి పొందుటకు ఎంత కాలంగానో (ప్రయత్నించి, విఫలమయి) వాడిపోతున్నాను" అంటున్నారు నాయిక.

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**







8-2-1



AVATHARIKA
PASURAM 1, 2

13-6-2023






*1. నఙ్గళ్ వరి వళై ఆయఙ్గాలో! నమ్ముడై ఏదలర్ మున్బు నాణి,
నుఙ్గట్కుయానొన్ఱు రైక్కుమ్మాత్తిరమ్, నోక్కు కిన్ఱేనెఙ్గుమ్ కాణమాట్టేన్,
శఙ్గమ్ శరిన్దన శాయ్ ఇழన్దేన్, తడములై పొన్నిఱమాయ్ త్తళర్ న్దేన్,
వెఙ్గణ్ పరవైయిన్ పాగన్ ఎమ్‌కోన్, వేఙ్గడవాణనై వేణ్డిచ్చెన్ఱే॥ 3682

PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR





8-2-2



2. వేణ్డిచ్చెన్ఱొన్ఱు పెఱుగిఱ్పారిల్, ఎన్నుడైత్తోழియర్ నుఙ్గట్కేలుమ్,
ఈణ్డిదు ఉరైక్కుమ్ పడియైఅన్ఱో, కాణ్గిన్ఱిలేన్ ఇడరాట్టియేన్ నాన్,
కాణ్ తకు తామరైక్కణ్ణన్ కళ్వన్, విణ్ణవర్ కోన్ నఙ్గళ్ కోనైక్కణ్డాల్,
ఈణ్డియ శఙ్గమ్ నిఱైవుమ్ కొళ్వాన్, ఎత్తనైకాలమ్ ఇళైక్కిన్ఱేనే॥ 3683

# PASURAM 3,4,5

## THIRUVAIMOZHI 8-2 NANGAL




8-2-3






పరమాత్మను ఆశ్రయించడమా! మానడమా! ఏదైనా మన చేతిలో ఉందా? అయినా అది ఇప్పుడు కొత్తగా మొదలైందా? అనాదిగా ఉన్నదే కదా!

తి.మొ.(8-2-3) పాశురంలో "ఓ సుందర ముఖులారా! నల్లనైన, విస్తృతమైన, అపరిచ్ఛిన్నమైన దివ్య తేజస్సుచే పరివేష్టితమైన గొప్ప మేఘము వంటి వర్ణము కల శ్రీకృష్ణపరమాత్మ తాను అపహరించిన అందమైన గాజులతో పాటు సౌందర్యమును పొందుటకై ఎంతకాలం నా వెంట తిరిగెనో! లోకమంతా తెలిసే విధంగా అపవాదు పొందాను, ఇకపై సిగ్గుపడి ఏమి ప్రయోజనము!? చూడండి! కాలము వెనక్కు తగ్గినా (అంతమై పోయినా) సరే, పాపినైన నేను వెనుకకు మరలను (స్వామిని పొందే తీరుతాను)" అంటూ స్వామిని పొందాలనే తమ ధృఢ నిశ్చయాన్ని తమ సఖులతో తెలుపుతున్నారు ఆళ్వార్లు.


తి.మొ.(8-2-4) పాశురంలో "ధ్వజములతో కూడిన మేడలతోనూ, ప్రాకారములతోనూ ఉన్న అందమైన తిరుక్కుడన్దై దివ్యదేశంలో అందంగా పశ్చిమాన వేంచేసి ఉన్న ఆశ్చర్యకర నర్తకుడు (కణ్ణన్), అందమైన గమనము కల గరుడాళ్వార్లచే అవగాహింపబడిన వాడు, యుద్ధ విజయంలో తన కుడి శ్రీహస్తమందు చక్రము(సుదర్శనము)ను ధరించిన చక్రధారిని ప్రేమించి... (ఆ స్వామి)కూడానే (వెంటే) వెళ్ళాను, ఇకపై ఏమి పోగొట్టుకుంటాను? అందమైన గాజులు, మనస్సుతో మొదలుకుని సమస్తాన్ని నా వద్ద. లేకుండా నశించే విధంగా పోగొట్టుకుని, అనేక కంకణములు ధరించే స్త్రీల(మీ) ముందు ప్రతిరోజూ నా (స్త్రీత్వ) స్వభావాన్ని (సిగ్గును) పోగొట్టుకున్నాను" అంటున్నారు నాయిక.

3. కాలమిళైక్కిలల్లాల్ వినైయేన్ నాన్। ఇళైక్కిన్ఱిలన్ కణ్డుకొణ్మిన్।
ఞాలమఱియ ప్పళి శుమన్దేన్। నన్నుదలీర్ ఇని నాణిత్తాన్ ఎన్।
నీల మలర్ నెడుమ్ శోది శూళ్న్ద। నీణ్డముగిల్ వణ్ణన్ కణ్ణన్ కొణ్డ।
కోల వళైయొడు మామై కొళ్వాన్। ఎత్తనైకాలముమ్ కూడచ్చెన్ఱే॥ 3684




56. MAAYAKUUTHAN

THIRUKKULANDAI










8-2-4

4. కూడచ్చెన్ఱేన్ ఇని ఎన్ కొడుక్కేన్। కోల్ వళై ❶నెఞ్జ త్తొడక్కమెల్లామ్।
పాడఱ్ఱొళియ ఇళన్దు వైగల్। పల్ వళైయార్ మున్ పరిశు అళిన్దేన్।
మాడ క్కొడి మదిళ్ తెన్ కుళన్దై। వణ్ కుడపాల్ నిన్ఱ మాయక్కూత్తన్।
ఆడల్ పఱవై ఉయర్త్త వెల్పోర్। ఆళి వలవనై ఆదరిత్తే॥ 3685

తి.మొ.(8-2-5) పాశురంలో "ఓ సఖియలారా! కుడి శ్రీహస్తమందు సుదర్శనమును ధరించిన చక్రధారిని ఆశ్రయించడమూ, అప్పుడాస్వామి మన వద్దకు వేంచేయడమూ... ఇవన్నీ మన ఇష్టమా!? ఇప్పుడది చెప్పడమైనా సాధ్యమవుతుందా!?... కల్పములు కల్పములు ధ్యానించినా, సాటిలేని ఆ స్వామి గురించి చక్కగా తెలియగలిగేవారు కూడా తెలియలేని అపరిచ్ఛిన్నుడు, మంచి ఉపాయములు కలవాడు, నిరవధిక తేజోరూపుడు, జగత్కారణభూతుడు, అనాదియైన అందమైన కాంతి కలవాడిని ధ్యానించాలి కదా!" అంటూ అపరిచ్ఛిన్న వైభవం కల ఆ స్వామిని తాము కోరుటలో ఆశ్చర్యమేమున్నదంటున్నారు నాయిక.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం




8-2-5

5. ఆళివలవనై ఆదరిప్పుమ్। ఆఙ్గవన్ నమ్మిల్ వరవుమెల్లామ్।
తోళియర్ కాళ్ నమ్ముడైయమేతాన్। శొల్లువదో ఇఙ్గు అరియదుతాన్।
ఊళితోఊళి ఒరువనాక। నన్గు ఉణర్వార్క్కుమ్ ఉణరలాగా।
శూళల్ ఉడైయ శుడర్కొళ్ ఆది। తొల్లై అమ్ శోది నినైక్కుఙ్గాలే॥ 3686

14-6-2023

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


THIRUVAIMOZHI 8-2 NANGAL

PASURAM 6,7,8












8-2-6

ప్రపన్నుల రక్త సంబంధీకులు, బంధువులు, స్నేహితులు సమాశ్రయణపరులు కాకపోతే వారిని వదిలిపెట్టాలా!!!???

తి.మొ.(8-2-6) పాశురంలో "అనాదియైన, అందమైన, నిరవధిక తేజోరూపుని తలచినట్లయితే నా మాటలకు అందేవాడు కాదు, నిత్యసూరులకు సైతం అంతులేని సందేహాలు కలిగించేవాడు, ఈ విధంగా ఉండి నా సౌందర్యాన్ని అపహరించాడు. పూలతీగలతో నిండిన పొలములతో ఆవరించబడిన తిరుక్కుడన్దై దివ్యదేశంలో దివ్యమైన పుష్పసదృశ తిరునేత్రములు మూసుకుని పవళించిన ఆశ్రితవత్సలుడైన ఆ స్వామి వికసించిన పూలతో కూడిన చల్లని తులసిని కూడా అనుగ్రహించడు, ఇకపై ఎవరి వద్ద మొరపెట్టుకుంటాను చెప్పండి!?" అంటూ తమ దుఃఖనివృత్తికి వేరేవరినీ ఆశ్రయించను అని తమ అనన్యార్హత్వాన్ని తెలుపుతున్నారు నాయిక.


తి.మొ.(8-2-7) పాశురంలో "ఏలకుల వంటి పరిమళభరిత పుష్పాలంకృత కేశములు కల తల్లులారా! ఆశ్రిత వ్యామోహశీలి, పాపములను


6. తొల్లై అమ్ శోది నినైక్కుంగాల్ ఎన్ శొల్లళవన్ఱు ఇమైయోర్ తమక్కుమ్।
ఎల్లైయిలాదనకూఱిత్తప్పుచ్చెయ్యుమ్। అత్తిఅమ్ నిఱ ఎమ్ మామై కొణ్డాన్।
అల్లిమలర్ తణ్ తుఴాయుమ్ తారాన్। అరుక్కడుకో ఇని పూశల్ శొల్లీర్।
వల్లివళ వయల్ శూఴ్ కుడన్దై। మామలర్ కణ్ వళర్గిన్ఱ మాలే॥ 3687

తి.మొ.(8-2-8) పాశురంలో "నేను పెంచిన ఓ చిలుకలారా! చిన్నచిలుకలారా! కోకిలలారా! నెమలులారా! మీతో నాకే సంబంధమూ లేదు.. నా అందమును, గాజులను, మనసును ఒక్కటి కూడా వదలక మొత్తంగా దోచేసాడు, అవన్నీ ఆ స్వామి చేరి ఉన్న పరమపదము, క్షీరాబ్ధి, తిరుమల చేరి ఉంటాయి... ఈ పాశములన్నీ సవాసనగా పోయిన తర్వాత కానీ ఆ సర్వేశ్వరుడు తనని చూడనివ్వడు" అంటూ ప్రాప్యమైన స్వామిని పొందుటకు ప్రాప్య విరోధులతో సంబంధాన్ని నిరసిస్తున్నారు నాయిక.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం







8-2-7

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR











PIC'S CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

7. మాల్ అరి కేశవన్ నారణన్। శీమాదవన్ కోవిన్దన్ వైకున్ద న్నెన్ఱు।
ఓలమిడ ఎన్నై ప్పణ్ణి విట్టిట్టు। ఒన్ఱుమ్ ఉరువుమ్ శువడుమ్ కాట్టాన్।
ఏలమలర్ కుఴల్ అన్నైమీర్ గాళ్। ఎన్నుడైత్తోழియర్గాళ్ ఎన్ శెయ్గేన్।
కాలమ్ పల శెన్ఱుమ్ కాణ్బదు ఆణై। ఉఙ్గళోడెఙ్గళ్ ఇడై యిల్లైయే॥ 3688



Koel, parrot,peacock







15-6-2023



8-2-8

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



8. ఇడై యిల్లైయాన్ వళర్త్త కిళికాళ్। పూవైకళ్ కాళ్ కుయిల్ కాళ్ మయిల్ కాళ్।
ఉడైయనమ్ మామైయుమ్ శఙ్గుమ్ నెఞ్జుమ్। ఒన్ఱు మొழியు ఒట్టాదు కొణ్డాన్।
అడైయుమ్ వైకున్దముమ్ పాఱ్కడలుమ్। అఞ్జనవెఱ్పుమ్ అవైనణియ।
కడైయఱ ప్పాశఙ్గళ్ విట్టపిన్నై అన్ఱి। అవనవైకాణ్ కొడానే॥ 3689


# THIRUVAIMOZHI 8-2 NANGAL

# PASURAM 9, 10, 11

పరాత్పరుని వేడనవసరం లేకుండానే, ఈ లోకంలోనూ పరలోకంలోనూ ఏ లోటూ లేకుండా ఉండాలంటే ఏం చెయ్యాలి!?

తి.మొ.(8-2-9) పాశురంలో "ఓ నా సుందరముఖులైన పరిపూర్ణులారా! ఎంతటి జ్ఞానవంతులకైనా తన దర్శనమును అనుగ్రహించనివాడు, చేయదగిన పనులను వంచన చేత దాటిపోవునట్లు చేయువాడు, పొట్టి బ్రహ్మచారైన వామనునిగా తన అందమైన తిరుమేనిని చూపించి భూమ్యాకాశములు నిండిపోయేలాగా వ్యాపించి, ఉన్నతమైన ఉజ్వలమైన పలు భుజములను సంపూర్ణంగా కలవాడైన ఆ దేవాదిదేవునకు నా గుణపూర్తితో పాటు సిగ్గును కూడా సమర్పించాను, ఇకపై నేనేమివ్వగలను?" అంటూ తమ సర్వస్వప్రదానం చేసిన విషయాన్ని సఖులతో చెప్తున్నారు నాయిక.


తి.మొ.(8-2-10) పాశురంలో "ఓ నా సుందరముఖులైన పరిపూర్ణులారా! నేనికపై ఏమి చేసెదను? నా మనసు నీ సమీపంలో ఉండనంటూ నన్ను విడచి... శంఖుచక్రాలను తన శ్రీహస్తముల యందు ధరించినవాడు, సుదూర తీరాలకు పరుచుకున్న పలు కాంతికిరణాలు కల ఆదిత్యుని, పాలవంటి తెల్లని చంద్రుని ధరించి అద్వితీయమైన అందమైన శ్యామమైన మిక్కిలి పెద్దదైన కొండ వస్తున్నదా అన్నట్లున్న సర్వేశ్వరుని సద్యోవికసిత శ్రీపాదపద్మముల యందు చేరిపోయింది" అంటూ తమ మనసు తమ దగ్గరలేదు కనుక వారి మాట వినలేనంటూ చెలులతో చెప్తున్నారు పరాఙ్ముకశ నాయిక.






8-2-9





9. కాణ్ కొడుప్పానల్లనార్ కణ్ణన్నై। క్కైయప్పాలదోర్ మాయ్యనన్నాల్।
మాణ్ కుఱల్ కోల వడివుకాట్టి। మణ్ణుమ్ విణ్ణుమ్ నిఱైయ మలర్న్ద।
శేణ్ శుడర్ త్తోళ్ కళ్ పలతల్లైత్త। తేవపిరాఱ్కు. ఎన్ నిఱై వినోడు।
నాణ్ కొడుత్తేన్ ఇని ఎన్ కొడుక్కేన్। ఎన్నుడైనల్ నుదల్ నఙ్గైమీర్ కాళ్॥ 3690

తి.మొ.(8-2-11) పాశురంలో "పరాత్పరుని శ్రీపాదపద్మములను పొందాలనే ఆశచేత మిగిలిన పాశములనన్నింటినీ సవాసనగా వదిలి నిర్దోష కీర్తి కల శ్రీకృష్ణపరమాత్మ యొక్క తిరువడిగళ్ళ విషయమై అందమైన తిరుకురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన నిర్దోషమైన అన్దాదియైన అద్వితీయములైన వేయి పాశురాలలో సాటిలేని ఈ పది పాశురాలు రాగయుక్తంగా సేవించినవారు ఏ దోషాలు లేనివారై ఈ లోకంలోనూ, పరమపదంలోనూ ఏ లోటూ లేక పరిపూర్ణులై ఉంటారు" అంటూ ఫలశృతిని కృప చేసారు స్వామి నమ్మాళ్వార్లు.

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

16-6-2023








8-2-10

10. ఎన్నుడై నన్నుదల్ నఙ్గైమీర్ కాళ్। యానినిచ్చెయ్ వదెన్ ఎన్నెఞ్జెన్నై।
నిన్ ఇడైయేనల్లేనెన్ఱు నీఙ్గి। నేమియుమ్ శఙ్గుమ్ ఇరుకైక్కొణ్డు।
పల్ నెడుమ్ శూఴ్ శుడర్ ఞాయిర్ట్రోడు। పాల్ మది ఏన్ది ఓర్ కోల నీల।
నల్ నెడుమ్ కున్ఱమ్ వరువతొప్పాన్। నాణ్ మలర్ పాదమ్ అడైన్దదువే॥ 3691




8-2-11





*11. పాదమడైవదన్ పాశత్తాలే। మఱ్ఱవన్ పాశఙ్గళ్ ముఱ్ఱవిట్టు।
కోదిల్ పుకழ் కణ్ణన్‌తన్ అడిమేల్। వణ్ కురుకూర్ శడకోపన్ శొన్న।
తీదిలన్దాది ఓరాయిరత్తుళ్। ఇవైయుమోర్ పత్తు ఇశైయోడుమ్ వల్లార్।
ఆదుమ్ ఓర్ తీదిలరాగి। ఇఙ్గుమఙ్గుమ్ ఎల్లామ్ అమైవార్‌గళ్ తామే॥ 3692

PICS CREDIT

అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు



8-3
అజ్గమిజ్గమ్





**BOMMALA NALAYIRAM**



**ASMAD GURUBHYO NAMAHA**

**SRIMATHE RAMANUJAYA NAMAHA**






తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం


**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**



Bhavani CHIRALA Grp
Today, 12:51 PM

THI... MOZHI 8-3 AN...MINGUM

AVATHARIKA PASURAM 1, 2





మనమంతా పరమాత్మను ప్రేమిస్తున్నామా! లేక ఆయనను ఆశ్రయించి మన కోరికలు తీర్చుకుంటున్నామా!! అసలు ఆ స్వామిని ప్రేమించాలంటే మనకి ఏమి తెలియాలి?!!

తి.మొ.(8-3) అఙ్గుమిఙ్గుమ్ అవతారిక: నిత్యముక్తుల చేత మఙ్గళాశాసనం చేయబడే పరమపదనాథుడు ఈ లీలావిభూతిలో అవతరించినప్పుడు ఆ సర్వేశ్వరుని సౌకుమార్యానికి మఙ్గళాశాసనం చేసేవారే లేరంటూ చింతించిన ఆళ్వార్లు చివరికి ఇక్కడ కూడా ఆ స్వామికి మఙ్గళాశాసనమొనర్చుటకు నిత్యముక్తులు వేంచేసి ఉన్నారని తెలిసి నిశ్చింతులయ్యారు. ఈ తి.మొ. "ఆళ్వార్ల యొక్క తిరుప్పల్లాణ్డు" అని పెద్దల ఉవాచ.

తి.మొ.(8-3-1) పాశురంలో "అక్కడ (ఊర్ధ్వలోకాలలో), ఇక్కడ (భూలోకంలో), తక్కిన (పాతాళాది) లోకాలలోనూ దేవతలు, రాక్షసులు, మిగిలినవారు (మనుష్యాదులు) నిన్ను (సర్వేశ్వరుని) ఇట్టి సౌకుమార్యం కలవాడు అని తెలుసుకోకుండా (తమ రక్షణార్థమైన ఆ స్వామి యొక్క జ్ఞానశక్త్యాది గుణములను) జల్పిస్తూ శ్రీభూనీళాదేవులను తన అంగములుగా చేర్చుకుని, శ్రీహస్తమందు శంఖుచక్రాలను ధరించిన ఆ సర్వేశ్వరుడే శరణము అంటారు" అంటూ స్వామి సౌకుమార్యానికి మఙ్గళాశాసనం చేయని ఐశ్వర్యార్థులను నిరసిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-3-2) పాశురంలో "రక్షణోపాయములను ఉపదేశించే చతుర్వేదములు, శాస్త్రముల యందు ప్రతిపాదింపబడినవి (ఐశ్వర్యాదులను) పరిగ్రహించకుండా... పలు యుద్ధసాధనాలు కల శత్రుసేనలను నిశ్శేషముగా పరుగెత్తి పారిపోయే విధంగా చేసేది, ఆశ్రిత రక్షణలో ధృఢముగా ఉండే ఆయుధమైన జ్వలించే సుదర్శన చక్రమును ధరించిన సర్వేశ్వరునికి దాసులమై... మరణము, జన్మము, గొప్ప వ్యాధి, వార్ధక్యము అనే వీటిని (షడ్భావ వికారములు) పోగొట్టుకున్నాము" అంటూ అపరిచ్ఛిన్నమైన ఆనందాన్నిచ్చే పరాత్పరుని కైంకర్యం కోరకుండా ఆత్మానుభవాన్ని కోరుకునే కైవల్యులను నిరసిస్తున్నారు ఆళ్వార్లు.




**21-6-2023**

*1. అఙ్గుమిఙ్గుం। వానవర్దానవర్ యావరుమ్।
ఎఙ్గుమినైయై ఎన్ఱుఉన్నై। అఱియకిలాతలఱ్ఱి
అఙ్గం శేరుం। పూమగళ్ మణ్మగళాయ్ మగళ్।
శఙ్గుశక్కరక్కై యవనెన్బర్। శరణమే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు**






2. శరణమాగియ। నాల్ మఱైనూల్ గళుమ్ శారాదే।
మరణమ్ తోఱ్ఱమ్। వాన్ పిణి మూప్పు ఎన్ఱు ఇవై మాయ్త్తోమ్
కరణప్పల్ పడై। పఱ్ఱు అఱ ఓడుమ్ కనలాழி।
అరణత్తిన్ పడై ఏన్దియ। ఈశఱ్కాళాయే॥

Reply

**THIRUVAIMOZHI 8-3**
**ANGUMINGUM**

# PASURAM 3,4,5





## 8-3-3

3. ఆళుమాళార్। ఆఴియుం శఙ్గుం శుమప్పార్తామ్।
వాళుం విల్లుఙ్గొణ్డు। పిన్శెల్వార్మట్రిల్లై।
తాళుం తోళుం। కైగళై ఆరత్తొఴుక్కాణేన్।
నాళుమ్నాళుమ్నాడువన్। అడియేన్ ఞాలత్తే॥

సర్వశక్తిమంతుడైన సర్వేశ్వరుడు శంఖుచక్రాలను మోయడం కూడా కష్టంగానే కనిపిస్తుంది ఆళ్వార్లకు!
మరి స్వామి పడుకోవడం కూడా శ్రమయేనా!?

తి.మొ.(8-3-3) పాశురంలో "ఈ భూమి మీద స్వామికి కైంకర్యం చేసేవారే లేరు, సుదర్శన - పాఞ్చజన్యాలను (శంఖుచక్రాలను) శ్రియఃపతియే ధరించారు, నందకము (ఖడ్గము), శార్ఙ్గము (విల్లు) తీసుకుని వెనుక వచ్చేవారు ఎవరూ లేరు... స్వామి యొక్క శ్రీపాదపద్మములను, భుజములను చేతులారా సేవించ లేకపోతున్నాను, దాసుడనైన నేను ప్రతిదినము వెతుకుతున్నాను" అంటూ ప్రయోజనాంతర పరులైన వారిని నిరసిస్తూ, తాము మఙ్గళాశాసన మొనర్చుటకు స్వామి సేవ సాయించుట లేదని వాపోతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-3-4) పాశురంలో "భూమండలాన్ని భోజనంగా ఆరగించి, అద్వితీయమైన ముగ్ధశిశువై, వికసిస్తున్న వటదళంపై దొర్లుతూ పవళిస్తున్న స్వామీ! మేఘము వంటి కాంతి గల నీ సౌందర్యాన్ని సేవించాలని ఆశపడి మగ్నుడనై ఉన్న పాపినైన నాకు... ఒక క్షణము గడిచి మరొక క్షణము వచ్చేలోపు ఉన్న సంధికాలము సాటిలేనిదై, గాఢాన్ధకారమై, యుగముతో సమానమై (సుదీర్ఘముగా) ఉన్నది" అంటూ బెంగపడుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-3-5) పాశురంలో "ధ్వజముల చేత పూర్ణమైన మేడలు(గృహములు) కల తిరుక్కోళూరులోనూ, తిరుప్పుళిఙ్గుడిలోనూ చలించక (కదలక-మెదలక) ఇదే విధంగా ఉన్న నీవు నిదురిస్తూ సంతోషించినది... దాసుల (ఇంద్రాదుల) యొక్క దుఃఖాలను పోగొట్టిన (రావణాదుల సంహారంతో) అలసట చేతనా!? లేక ఈ భూమిని (త్రివిక్రమునిగా) పెరిగి కొలిచిన ఆయాసం చేతనా!? చెప్పు" అంటూ సర్వేశ్వరుని పట్ల పూర్తి ప్రేమతో ప్రశ్నిస్తున్నారు ఆళ్వార్లు.







## 22-6-2023


**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

## 8-3-4

4. జ్ఞాలంపోనకంపట్రి। ఓర్ ముఱ్ట్రా ఉరువాకి
ఆలంపేరిలై। అన్న వశం శెయ్యుమమ్మానే
కాలమ్ పేర్ వదోర్। కారిరుళ్ ఊఴి యొత్తుళదాల్। ఉన్
కోలమ్ కారెఴిల్। కాణలుఱ్ట్రాఴుమ్ కొడియేఱ్కే॥






**PIC'S CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

## 8-3-5

5. కొడి ఆర్ మాడ। కోళూరకత్తుమ్ పుళిఙ్గుడియుమ్।
మడియాదిన్నే। నీ తుయిల్ మేవి మకిఴ్న్దదుతాన్।
అడియారల్లల్తవిర్త అశైవో। అన్ఱేల్। ఇ
ప్పడిదాన్ నీణ్డు తావియ అశైవో। పణియాయే॥

# THIRUVAIMOZHI 8-3 ANGUMINGUM

# PASURAM 6,7,8





## 8-3-6



6. పణియా అమరర్। పణివుమ్ పణ్బుమ్ తామేయామ్।
అణి ఆర్ ఆழியుమ్। శఙ్గముమ్ ఏన్దుమవర్ కాణ్మిన్।
తణియా వెమ్ నోయ్। ఉలకిల్ తవిర్ప్పాన్। తిరు నీల
మణి ఆర్ మేనియోడు। ఎన్ మనమ్ శూழ వరువారే॥

# 23-6-2023


ఎన్నటికీ నశించని, క్రూరమైన వ్యాధులేమిటి? మన సంకల్పబలం గొప్పదా?! స్వామి సంకల్పం గొప్పదా??!!

తి.మొ.(8-3-6) పాశురంలో "ఇతర దేవతలను ఆశ్రయించని నిత్యసూరుల యొక్క ఆశ్రయణమునకు జ్ఞానాది గుణములకు తామే విషయమై సౌందర్యపూర్ణమైన శంఖుచక్రాలను ధరించినవాడే సుమండీ! నాశరహితమైన క్రూరమైన వ్యాధులను పోగొట్టుటకు సౌందర్య పరిపూర్ణమైన నీలమణి వంటి దివ్యతిరుమేనితో నా మనసు భ్రమించు విధంగా ఈ లోకమందు అవతరించాడు" అందుకే తాము భయపడుతున్నాము అంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-3-7) పాశురంలో "వచ్చేపోయే (సంచరించే) భక్తులతో కూడిన అందమైన తిరువణ్ పరిశారమ్ నందు వేంచేసి ఉన్న, లక్ష్మి తాయార్లు నిత్యవాసము చేసే వక్షస్థలము కల నా మాధవునికి... ఈ లోకమందు సౌందర్య పూర్తి కల శంఖుచక్రాలను ధరించి ఉన్న మీతో పాటు ఒక ప్రక్క నిత్యమూ సంచరిస్తూ ఉండే ఒక దాసుడు ఉన్నాడు అని నా యొక్క విధము చెప్పేవారే లేరు!  ఏమి చేసేది!?" అంటూ వాపోతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-3-8) పాశురంలో "సప్త కులాచలములు, సప్త ద్వీపాలు, సప్తసముద్రాలు, భూమి మొదలైన సమస్తాన్ని నిలబడే కొలిచిన పొడవైన తిరువడిగళ్ళు, చక్రాయుధము కల శ్రియఃపతీ! అందమైన అలంకారభరితమైన నీ శ్రీపాదపద్మముల క్రింద స్థిరంగా ఉండి కైంకర్యం చేసే విధంగా నన్ను నీవు స్వీకరించి అనుగ్రహించాలని తలచేది ఎన్నడో కదా!" అంటూ నేరుగా స్వామినే అర్థిస్తున్నారు ఆళ్వార్లు.














# 8-3-7

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

7. వరువార్ శెల్వార్। వణ్ పరిశారత్తిరున్ద। ఎన్
తిరువాழ் మార్వఱ్కు। ఎన్ తిఱమ్ శొల్లార్ శెయ్వదెన్।
ఉరువార్ శక్కరమ్। శఙ్గమ్ శుమన్దు ఇఙ్గమ్మోడు।
ఒరుపాడు ఉழల్వాన్। ఓరడియానుమ్ ఉళనే॥









**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

## 8-3-8



8. ఇడై యిల్లైయాన్ వళర్త కిళికాళ్। పూవైకళ్ కాళ్ కుయిల్ కాళ్ మయిల్ కాళ్।
ఉడైయనమ్ మాన్మైయుమ్ శఙ్గమ్ నెఞ్జమ్। ఒన్ఱు మొழியు ఒట్టారు కొణ్డాన్।
అడైయుమ్ వైకున్దముమ్ పాఱ్కడలుమ్। అఞ్జనవెఱ్పుమ్ అవైనణియ।
కడైయఱ ప్పాశఙ్గళ్ విట్టపిన్నై అన్ఱి। అవనవైకాణ్ కొడానే॥ 3689

# THIRUVAIMOZHI 8-3 ANGUMINGUM

# PASURAM 9,10,11








## 8-3-9

9. తిరుమాల్ నాన్ముగన్। శెమ్ జడైయానెన్ఱు ఇవర్గళ్। ఎమ్
పెరుమాన్ తన్మైయై। ఆరఱికిల్పార్ పేశియెన్।
ఒరు మాముదల్వా। ఊంఱ్రేప్పిరాన్ ఎన్నై అళుదై।
కరు మామేనియన్ ఎన్బన్। ఎన్ కాదల్ కలక్కవే॥

## 24-6-2023

అప్పటివరకు సర్వేశ్వరుడు తన వైభవం చూపించినా, స్థిమితపడని ఆళ్వార్లు చివరకు ఎలా స్వస్థచిత్తులయ్యారు?!

తి.మొ.(8-3-9) పాశురంలో "ఓ శ్రియఃపతీ! బ్రహ్మ, ఎర్రని జటలను ధరించిన రుద్రుడు అనే ప్రసిద్ధులైన వీరిలో సర్వేశ్వరుడైన నీ యొక్క సౌకుమార్యాది స్వభావములను తెలిసిన వారెందరు? అద్వితీయుడవైన గొప్ప కారణభూతుడా! కాలము మొదలైన సమస్త పదార్థములకు ఉపకారకుడైనవాడా! నన్ను దాసునిగా ఏలువాడా! శ్యామలమైన, శ్లాఘ్యమైన తిరుమేని కలవాడా! నా ప్రేమ (నీపై ఉన్న ఆశ) కలత చెంది ఇలా పలుకుతున్నాను" అంతే గానీ స్వామి సౌకుమార్యం చూసి మఙ్గళాశాసనం చేయడం కాదంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-3-10) పాశురంలో "కలత లేనివారై మంచి తపస్సు కల (సనకాది)మునులు, ఒడ్డు చూసినవారు (సంసారమును దాటి పరమపదము చేరిన ముక్తులు), చలనము/సంకోచము లేని నిత్యసూరులు అందరూ సేవిస్తుండగా... కలతపడేలా గొప్పదైన (పాల)సముద్రాన్ని చిలికిన (సర్వోత్కృష్టుడైన) వానిని (అల్పమైన) మనము సంపూర్ణముగా స్తోత్రము చేయుట ఎలా అవుతుంది? చెప్పండి!" అంటూ నిత్యముక్తాదులచే నిత్యమూ మఙ్గళాశాసనం చేయబడుతున్న స్వామిని చూసి భయనివృత్తులై స్థిమితపడుతున్నారు ఆళ్వార్లు.





తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

## 8-3-10





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

10. కలక్కమిల్లా। నల్తవమునివర్కరై కణ్డోర్।
తుళక్కమిల్లా। వానవరెల్లామ్ తొழுవార్గళ్।
మలక్కమెయ్దు। మా కడల్ తన్నై క్కడైన్దానై।
ఉలక్కనామ్ పుకழ் కిఱ్పదు। ఎన్ శెయ్వదు ఉరైయీరే॥ 3702

తి.మొ.(8-3-11) పాశురంలో "వాచామగోచరమైన (స్వామికేమి జరుగుతుందో అనే భయమనే) క్రూరమైన వ్యాధిని పోగొట్టేలా కృప చేసిన దీర్ఘకిరీటధారి అయిన సర్వేశ్వరుని విషయమై పర్వతముల వంటి మేడలతో సమృద్ధమై స్థిరంగా ఉన్న తిరుకురుకాపురీ ధీశులైన శ్రీమత్ శఠకోపమునుల యొక్క శ్రీసూక్తి రూపమైన, శబ్దసందర్భ సహితమైన, విలక్షణమైన వెయ్యి పాశురాలలో ఈ పది పాశురాలు సక్రమముగా అధికరించినవారు విశాలమైన ఈ లోకమందు ఇక జన్మించరు", పరమపదము తథ్యమంటూ ఫలశ్రుతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




## 8-3-11





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

*11. ఉరైయా వెమ్ నోయ్ తవిర। అరుళ్ నీళ్ ముడియానై।
వరై ఆర్ మాడ। మన్ను కురుకూర్ చ్చడకోపన్।
ఉరై ఏయ్ శొల్తొడై। ఓరాయిరత్తులిప్పత్తుమ్।
నిరై యేవల్లార్। నీడులగత్తుప్పిఱవారే॥

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



యతిరాజనాథవల్లి గోష్ఠి
8-4 వార్
కడావరువి
8-4 వార్
కడావరువి


BOMMALA NALAYIRAM





8-4 VARKADAVARUVI




DASOHAM




తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం

PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR



THIRUVAIMOZHI 8-4
VARKADAVARUVI

# AVATHARIKA, PASURAM 1,2,







చెంగన్నూరులోని తిరుచిత్తరు ఇమయవరప్పన్ దివ్య దేశం








8-4 AVATHARIKA

శ్రీరాముడు మాటలతో భయాన్ని పోగొడితే, శ్రీకృష్ణుడు చేతలతో భయాన్ని పోగొట్టాడు!!! ఎవరికి?


తి.మొ.(8-4) వార్ కడావరువి అవతారిక: "సర్వేశ్వరుని సౌకుమార్యాదులను చూసి వానికేమి జరుగునో అని ఆళ్వార్లు మరల దిగులు పడుతుండగా, వారికి తిరిగి ఆ భయము కలుగకుండా ఉండే విధంగా  తన శౌర్యపరాక్రమాది గుణములను, వాటికి మఙ్గళాశాసనం చేసే మూడువేలమంది శ్రీవైష్ణవ స్వాములను తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ దివ్యదేశంలో చూపేసరికి శ్రియఃపతి యొక్క సౌందర్యాన్ని సేవిస్తున్నారు ఈ తి.మొ.లో ఆళ్వార్లు."

తి.మొ.(8-4-1) పాశురంలో "సెలయేళ్ళ వలె మదజలం స్రవిస్తున్న (కువలయాపీడము) ఏనుగు అనే గొప్ప పర్వతము యొక్క దంతములనే రెండు శిఖరములను విరిచి దొర్లించి; (పడిపోయిన ఏనుగును కూడా మరల) నడిపించే సమర్ధుడైన మావటి యొక్క ప్రాణములను నశింపచేసి; (మల్లయుద్ధం జరిగే) బరిలో (చాణూర-ముష్టికులనే) మల్లురను సంహరించి, చుట్టూ ఎత్తైన మంచెల మీద ఉన్న యుద్ధవీరులైన రాజులు వెనుతిరిగే విధంగా మేడపైనున్న కంసుని సంహరించినవాడు, కళ్యాణగుణాకరుడు,  చిన్నిగోపాలుడైన శ్రీకృష్ణపరమాత్మ వేంచేసి ఉన్న తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ దివ్యదేశమే మనము పొందతగిన ఉపాయము" అంటూ అనుగ్రహిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-4-2) పాశురంలో "మాకు ఆశ్రయింప తగిన ఉపాయము, మా యొక్క అమృతము, దేవాదిదేవుడు, నాకు స్వామియైనవాడు, సమృద్ధమైన ముల్లోకములను సృజించి, రక్షించి, లయం చేసేవాడు, వీటికి తగిన మూడు రూపములు (బ్రహ్మ-విష్ణు-మహేశ్వరులు) అయినవాడు, మాకు అంతర్యామి అయినవాడు, ఎర్రని చేపలు ఆనందంగా తుళ్ళిపడే తేనెలు కల కొలనులచే చుట్టబడిన తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ అనే దివ్యదేశంలో అమరియున్న కారణభూతుడైన సర్వేశ్వరుడు తప్ప నాకు తగిన రక్షకులు మరి ఎవరు(లేరు)!" అంటూ ధృఢవిశ్వాసంతో సాయిస్తున్నారు ఆళ్వార్లు.




8-4-1



చెంగన్నూరులోని తిరుచిత్తరు ఇమయవరప్పన్ దివ్య దేశం








27-6-2023

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

*1. వార్కడా అరువి ఆనైమామలైయిన్ మరుప్పు ఇణైక్కువడు ఇఱుత్తురుట్టి
ఊర్కొళ్ తిణ్ పాగన్ ఉయిర్ శెకుత్తు। అరఙ్గిల్ మల్లరై కొన్రుశూఴ్ పరణ్ మేల్।
పోర్ కడా అరశర్ పుఱక్కిడ। మాడమామిశై కఞ్జనై త్తగర్త్త।
శీర్ కొళ్ శిత్త్రాయన్ తిరుచ్చెఙ్గున్ఱూరిల్। తిరుచ్చిత్త్రాఱు ఎఙ్గళ్ శెల్‌శార్వే॥ 3704




8-4-2





చెంగన్నూరులోని తిరుచిత్తరు ఇమయవరప్పన్ దివ్య దేశం





PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



2. ఎఙ్గళ్ శెల్‌శార్వు యాముడై అముదమ్। ఇమైయవర్ అప్పనెన్నప్పన్।
పొఙ్గుమూవులకుంపడైత్త ళిత్తఴిక్కుమ్। పొరున్దు మూవురువనెమ్మరువన్।
శెమ్కయల్ ఉకళుమ్ తేమ్పణైప్పుడై శూఴ్। తిరుచ్చెఙ్గున్ఱూర్ తిరుచ్చిత్త్రాఱ్
అఙ్గమర్ కిన్ఱ। ఆదియానల్లాల్। యావర్ మఱ్ఱెన్ అమర్ తుణైయే॥ 3705

THIRUVAIMOZHI 8-4
VARKADAVARUVI

PASURAM 3,4,5













8-4-3

3. ఎన్నమర్ పెరుమానిమ్మైయవర్పెరుమాన్। ఇరునిలమిడన్ద ఎమ్బెరుమాన్।
మున్నైవల్ వినైగళ్ ముఱ్ఱుడన్ మాళ। ఎన్నై ఆళ్ కిన్ఱ ఎమ్బెరుమాన్।
తెన్‌తిశైక్కు అణికొళ్ తిరుచ్చెఙ్గన్నూరిల్। తిరుచ్చిఱ్ఱాఱ్ఱఙ్గరై మీపాల్
నిన్ఱ ఎమ్బెరుమాన్। అడియల్లాల్ శరణ్ నైమ్బిలుమ్। పిఱిదు ఇల్లై ఎనక్కే॥3706

తి.మొ.(8-4-3) పాశురంలో "నాకు తగిన స్వామి, దేవాదిదేవుడు, మహాపృధ్విని (అండభిత్తి నుండి) విడదీసిన నాథుడు, అనాదియైన సమస్త క్రూరపాపములను సమూలంగా నశించేలా నన్నేలిన స్వామి, దక్షిణ దిక్కుకు అలంకారంగా ఉన్న తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ నదీతీరంలో వేంచేసి ఉన్న సర్వేశ్వరుని శ్రీపాదపద్మములు తప్ప మనసులో కూడా నాకు మరొక ఉపాయము లేదు" అని ధృఢంగా పలుకుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-4-4) పాశురంలో "విశాలమైన ముల్లోకాలు నిండునట్లు దివ్యతిరుమేని కలవాడై తడిమిన (కొలిచిన) పొట్టి బ్రహ్మచారి, నా స్వామి! ఘోషించే (పాల)సముద్రాన్ని చిలికిన అందమైన మణివంటి తేజోరూపుడైన నా స్వామి తప్ప నాకు మరొక ఉపాయము లేదు... సమృద్ధమైన గెలలు కల అరటి చెట్లు, పోకచెట్లు, కొబ్బరిచెట్ల వరుసలతో చుట్టబడిన తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ నదీతీరమందున్నవారు (ఆ స్వామియే సర్వేశ్వరుడు అని) తెలుసుకునేలా వాస్తవంగా వేంచేసి ఉన్న స్వామి యొక్క శ్రీపాదద్వంద్వము తప్ప నాకు వేరొక రక్షకము లేదు" అని మహావిశ్వాసంతో సాయిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-4-5) పాశురంలో "ఆ దివ్యదేశం (తిరుచిత్తార్) కాక మిగిలిన దివ్యదేశాలన్నీ కూడా ఆ స్వామి కంటే వేరైనవి కావు అయినప్పటికీ ఆ స్వామిని తప్ప నా ఆత్మ(మనసు) వేరొక దివ్యదేశాన్ని పొందదు, అందుచేత ఆ స్వామి (ఇమైయవరప్పన్) నిత్యవాసం చేస్తున్న...
మంచి (అనన్యప్రయోజనులైన) చతుర్వేద పండితుల హోమంలో నుండి వచ్చే పరిమళభరితమైన ధూపము ఆకాశమందు సూర్యాది తేజస్సులను మరుగున పరుస్తున్న... అందమైన ఉన్నతములైన మేడలు కల...
తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ దివ్యదేశము నాకు మంచి (నిర్భయమైన) ప్రాప్యమైన దివ్యదేశము" అంటున్నారు నిర్భరులైన ఆళ్వార్లు.

28-6-2023















ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

8-4-4

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


4. పిఱదిల్లై ఎనక్కు పెరియమూవులగుమ్ నిఱైయ। పేరురువమాయ్ నిమిర్న్ద।
కుఱియ మాణెమ్మాన్ కుఱైకడల్ కడైన్ద। కోల మాణిక్కమ్ ఎన్నమ్మాన్।
శెఱి కులై వాழై కముగు తెఙ్గణి శూழ్। తిరుచ్చెఙ్గున్నూర్ త్తిరుచ్చిఱ్ఱాఱు
అఱియ। మెయ్‌మ్మైయే నిన్ఱ ఎమ్బెరుమాన్। అడి ఇణై అల్లదు ఓరరణే॥3707






చెంగన్నూరులోని తిరుచిత్తరు ఇమయవరప్పన్ దివ్య దేశం








ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

8-4-5

5. అల్లదోర్ అరణు మవనిల్ వేఱిల్లై। అదు పొరుళాగిలుమ్। అవనై
అల్లదెన్నావి అమర్న్దు అణైకిల్లాదు। ఆదలాలవన్ ఉఱై కిన్ఱ।
నల్లనాఱ మఱైయోర్వేళ్వియుళ్ మడుత్త। నఱుంపుకై విశుమ్బొళిమఱైక్కుం।
నల్ల నీళ్ మాడత్తిరుచ్చెఙ్గన్నూరిల్। తిరుచ్చిఱ్ఱాఱెనక్కు నల్లరణే॥ 3708

**THIRUVAIMOZHI 8-4**
**VARKADAVARUVI**

# PASURAM 6,7,8

స్వామి సౌందర్యాన్ని వర్ణిస్తూ ముందుగా శ్రీపాదములు తర్వాత శ్రీహస్తములను ఎందుకు చెప్తున్నారు?!

తి.మొ.(8-4-6) పాశురంలో "నాకు మంచి రక్షకుడు, నా నిండు ప్రాణము, నిత్యసూరులకు తల్లి తండ్రి అయినవాడు, తనకు కూడా తన మహిమ తెలియనివాడు, విశాలమైన సముద్రమందు పవళించిన స్వామియైన ఆ శేషశాయిని.... భగవద్గుణాలను హృదయమందు నిలిపిన మూడువేలమంది శ్రీవైష్ణవస్వాములు.. బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో సమానమైనవారు నిత్యవాసం చేసే... దట్టమైన స్థిరమైన మేడలు కల తిరుచెఙ్గనూరు నందలి తిరుచిత్తార్ అనే దివ్యదేశమందు సేవించాను" అంటూ ప్రమాదరహితమైన స్థలానికి స్వామి వేంచేసారని ధైర్యంగా పలుకుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-4-7) పాశురంలో "తిరుచెఙ్గనూరు నందలి తిరుచిత్తార్ అనే దివ్యదేశమందు (నేను) దర్శించిన స్వామి నిత్యము... ఎర్రని కలువలను పోలిన తిరునేత్రములు, ఎర్రని తిరు అధరములు, ఎర్రని తిరువడిగళ్ళు, ఎర్రని శ్రీహస్తములు, ఎర్రని తామర పుష్పము కల తిరునాభి, ఎర్రని శ్రీవక్షస్కుడు, ఎర్రని పీతాంబరము కలవాడు, ఎర్రని అందమైన కిరీటము, హారము, ఆయుధములతో ఉజ్వలంగా నా హృదయమందు వేంచేసి ఉన్నాడు" అంటూ శిత్తాయన్ (చిన్ని గోపాలుడు) సౌందర్యాన్ని అభివర్ణిస్తూ తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.






8-4-6






6. ఎనక్కు నల్ అరణై ఎనదార్ ఉయిరై। ఇమైయవర్ తన్దైతాయ్ తన్నై।
తనక్కుం తన్‌తన్మై అఱివఱియానై। తడమ్ కడల్ పళ్ళి అమ్మానై।
మనక్కొళ్ శీర్ మూవాయిరవర్। వణ్ శివనుమయనుమ్ తాను మొప్పార్ వాழ்।
కనక్కొళ్ తిణ్ మాడత్తిరుచ్చెఙ్గున్ఱూరిల్। తిరుచ్చిత్తాఱ్ఱఙ్గరైయానే కణ్డేనే॥3709

తి.మొ.(8-4-8) పాశురంలో "ప్రకాశవంతంగా నా మనసునందు వేంచేసి ఉన్నవాడు, విలక్షణమైన భూసురులు (శ్రీవైష్ణవ స్వాములు) అన్నిదిక్కులా చేతులు జోడించి స్తోత్రము చేయుచున్న తిరుచెఙ్గనూరు నందలి తిరుచిత్తార్ అనే దివ్యదేశమందు వేంచేసి ఉన్నవాడు, తేజస్సు కల నిత్యసూరులకు రక్షకుడు, బలిష్టమైన చేతులు కల అసురులకు క్రూరమైన మృత్యువు అయిన స్వామిని స్తోత్రము చేసే విధమును ఎరుగను.. తనతో చేరిఉన్న ముల్లోకములను సృష్టితో పాటు సంహార, రక్షణములు చేయువాడు అతడే" అంటూ స్వామి అపరిచ్ఛిన్నమైన వైభవమును చెప్పలేనంటూనే ఆయన సర్వేశ్వరత్వాన్ని అనుగ్రహిస్తున్నారు ఆళ్వార్లు.

**29-6-2023**







8-4-7


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

7. తిరుచ్చెఙ్గున్ఱూరిల్ తిరుచ్చిత్తాఱ్ఱఙ్గరైయానే కణ్డు। అత్తిరువడి ఎన్ఱుమ్।
తిరుచ్చెయ్య కమల క్కణ్ణుమ్ శెవ్వాయుం। శెవ్వడియుం శెయ్యకైయుమ్।
తిరుచ్చెయ్యకమల ఉన్దియుం। శెయ్య ❶ కమల మార్వుం శెయ్య ఉడైయుమ్।
తిరుచ్చెయ్య ముడియుం ఆరముం పడైయుం। తికழ ఎన్ శిన్దై ఉళానే॥ 3710








**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

8-4-8








ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



8. తికழ ఎన్ శిన్దైయుళ్ ఇరున్దానై। శెழுనిలత్తేవర్ నాన్మఱైయోర్।
తిశైకైకూప్పియేత్తుమ్। తిరుచ్చెఙ్గున్ఱూరిల్ తిరుచ్చిత్తాఱ్ఱఙ్గరైయానై।
పుగర్కొళ్ వానవర్ కళ్ పుగలిడన్దన్నై। అశురర్ వన్ కైయర్ వెమ్ కూఱ్ఱై।
పుకழுమాఱఱియేన్ పొరున్దు మూవులగుమ్। పడైప్పొడు కెడుప్పుక్కాప్పవనే॥ 3711

**THIRUVAIMOZHI 8-4**
**VARKADAVARUVI**

# PASURAM 9,10,11








# 8-4-9

9. వడైప్పాడు కెడుప్పుక్కాప్పవన్। పిరమ పరమ్పరన్ శివప్పిరానవనే।
ఇడైప్పుక్కోరురువుమ్ ఒళ్ళివిల్లై అవనే। పుకళ్ళ్ విల్లై యావైయుమ్ తానే।
కొడై ప్పెరుమ్ పుకళ్ళా రినైయర్ తన్నానార్। కూరియవిచ్చై యోడొళ్ళుక్కమ్।
నడైప్పలి ఇయఱ్ఱైక్కు తిరుచ్చెఙ్గన్నూరిల్। తిరుచ్చిత్తాఱ్అమర్న్ద నాదనే॥ 3712

జ్ఞానము-అనుష్ఠానముతో శత్రువులను దరికి రాకుండా చేయవచ్చా!?
అలా చేసేవారు ఎవరు?!! చేయనిది ఎవరు?!!!

తి.మొ.(8-4-9) పాశురంలో "(విద్యా)దానగుణం చేత గొప్ప కీర్తి కలవారు, (అనేకులైనవారు) ఇట్టివారని ప్రసిద్ధులైనవారు, సర్వేశ్వరునితో సమానులైనవారు, సూక్ష్మార్థములను తెలుపు (పరిపూర్ణ)విద్యతో కూడిన అనుష్ఠానము, నిరంతరం సాగే తిరువారాధనమును స్వభావముగా కలవారైన శ్రీవైష్ణవులుండే తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ దివ్యక్షేత్రంలో అమరికతో వేంచేసి ఉన్న స్వామియే... సృష్టితో పాటు సంహారము రక్షణము కూడా చేయువాడు, బ్రహ్మరుద్రేంద్రాదులకు అంతర్యామి అయినవాడు, పరాత్పరుడు, అందరిలోనూ ప్రవేశించి ఒక్క వస్తువును కూడా వదలక అన్నీ తానే అయి (అంతర్యామియై) ఉన్నవాడు ఆ స్వామియే, ఇది స్తోత్రము కాదు (నిజము)"అంటున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-4-10) పాశురంలో "(తనను యాచించే వారికి) తగిన స్వామియై, వారి వలె అయి, వారికి అనుగ్రహాన్ని (ఫలమును) కృప చేసే స్వామి, సమృద్ధమైన చల్లని కొలనులు కల తిరుచెఙ్గనూరులోని తిరుచిత్తార్ నదీ తీరమందున్న ఇమైయవరప్పన్ కి తగిన ఆత్మగుణములు కల మూడువేలమంది వేదపండితులకు వాసస్థానమైనది, భూసురులైన శ్రీవైష్ణవ స్వాములు సుఖించేది అయిన తిరుచిత్తార్ దివ్యక్షేత్రంలో అమరికతో వేంచేసి ఉన్న ఆశ్చర్యభూతుడు, ముక్కంటికి అంతర్యామి, చతుర్ముఖ బ్రహ్మకు అంతర్యామిని పొందాను" అంటూ తృప్తితో పలుకుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-4-11) పాశురంలో "తేనెవంటి వాడు, మంచి పాలవంటివాడు, చెఱుకు వంటివాడు, అమృతము వలె భోగ్యభూతుడు, వ్యవస్థితములై ఉన్న లోకములను (ప్రళయసమయంలో) ఆరగించిన స్వామి, వికసించియున్న చల్లని తిరునాభీకమలము మీద ఊర్ధ్వలోకమందుండే చతుర్ముఖ బ్రహ్మను సృజించిన ఆశ్చర్యభూతుడైన సర్వేశ్వరుని విషయమై నిరతిశయ సంపద కల కురుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన వేయి పాశురాలలో ఈ పది పాశురాలు పరమపదమును పొందించి, భగవదనుగ్రహమును కలుగచేసి, సంసారమనే గొప్ప ఆశ్చర్యకరమైన నాటకమును నశింపచేయును" అంటూ ఫలశృతిని కృప చేసారు స్వామి నమ్మాళ్వార్లు.







## 1-7-2023

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం



# 8-4-10

10. అమర్న్ద నాదనై అవరవరాగి। అవర్క్కరుళ్ అరుళుమమ్మానై।
అమర్న్ద తణ్ పళ్ళన తిరుచ్చెఙ్గన్నూరిల్। తిరుచ్చిత్తాఱ్ఱఙ్గరైయానై।
అమర్న్దశీర్ మూవాయిరవర్। వేదియర్ గళ్ తమ్ పతి అవనిదేవర్ వాళ్ళ్వై।
అమర్న మాయోనై ముక్కణ్ అమ్మానై। నాన్ముగనై అమర్న్దేనే॥ 3713











# 8-4-11







**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


*11. తేనై నన్ పాలై క్కన్నలై అముదై/ తిరున్దులకు ఉణ్డ అమ్మానై।
వాన నాన్ముగనై మలర్న్ద తణ్ కొప్పూళ్ళ్। మలర్మిశైప్పడైత్త మాయోనై।
కోనై వణ్ కురుకూర్ వణ్ శడకోపన్। శొన్న ఆయిరత్తుళ్ ఇప్పత్తుమ్।
వానిన్ మీదేర్రి అరుళ్ శెయ్దు ముడిక్కుమ్। పిఱవి మామాయక్కూత్తినైయే॥ 3714



యతిరాజనాథవల్లి గోష్ఠి
8-5
మాయక్కూత్తా
8-5
మాయక్కూత్తా





8-5 MAYAKKUTTA




DASOHAM



తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం



PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

THIRUVAIMOZHI 8-5
MAYAKKUTTA

AVATHARIKA ,
PASURAM 1, 2






## 8-5 AVATHARIKA

ఇన్నాళ్ళూ ఎవరివల్లనైనా స్వామికేదైనా కీడు జరుగునేమో అని భయపడిన ఆళ్వార్లు ఇప్పుడేమి చేస్తున్నారు?
తామే కీడు చేయబోతున్నారా!!!! ఎలా????

తి.మొ.(8-5) మాయక్కూత్తా అవతారిక: "శ్రియఃపతి యొక్క దివ్యతిరుమేని సౌందర్యాన్ని సేవించాలని ఆశపడి, అది నెరవేరనందున మిక్కిలి ఆర్తితో సర్వేశ్వరుని ఒక్కసారి తమ ముందుకు వచ్చి సేవ సాయించమంటూ ప్రార్థిస్తూ ఆవేదన చెందుతున్నారు ఆళ్వార్లు"
తి.మొ.(8-5-1) పాశురంలో "ఆశ్చర్యకరమైన, మనోహరములైన దివ్య చేష్టితములు చేసే ఓ వామనా! పాపినైన నాకు నేత్రము వంటివాడా! నీ తిరునేత్రములు, శ్రీహస్తములు, శ్రీపాదములు - స్వచ్ఛమైన అందమైన పుష్పములుగానూ; తేజోవంతమైన ఎర్రని అధరము - మొగ్గగానూ; ఉజ్వలమైన శ్యామమైన దివ్యతిరుమేని - చల్లని పచ్చని వర్ణం కల ఆకులుగానూ; కలువలతో కూడిన గొప్ప పరిమళభరితమైన తటాకము వలె వేంచేసి ఒక్కరోజు సేవ సాయించవయ్యా!" అంటూ ప్రార్థిస్తూ దుఃఖపడుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-5-2) పాశురంలో "శ్లాఘ్యమైన నవీనమైన నీలరత్నమయమైన పర్వతం వంటి తిరుమేని, (వెనుక) నల్లని సూర్యుడు ఉదయిస్తున్నట్లుగా, ఉజ్వలమైన తేజస్సుతో కూడిన కిరీటము (కేశపాశము) కల స్వామీ! దర్శనమిచ్చేలా వేంచేయవయ్యా అని అంటూ అంటూ... నేత్రాలు, నోరు ఎండిపోయి, దాసుడనైన నేను సిగ్గుపడి, ఈ మంచిలోకంలో అలమటిస్తూ ఉంటే, జాలిపడి ఒక్కరోజు అయినా నీవు వేంచేయలేదే అయ్యో!" అంటూ కేశవుని దర్శించాలని తపన పడుతున్నారు ఆళ్వార్లు.

## 2-7-2023



8-5-1





PICS CREDIT
ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

*1. మాయ క్కూత్తా వామనా। వినైయేన్ కణ్ణా కణ్ కై కాల్।
తూయ శెయ్య మలర్ గళా। శోది శెవ్వాయ్ ముగిழ்దా।
శాయల్ శామ త్తిరుమేని। తణ్ పాశడైయా। తామరైనీళ్
వాశత్తడమ్ పోల్ వరువానే। ఒరునాళ్ కాణవారాయే॥





8-5-2



తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం

2. కాణవారాయెన్రెన్రు। కణ్ణుమ్ వాయుమ్ తువర్న్దు। అడియేన్
నాణినన్నాట్టు అలమర్న్దాల్। ఇరఙ్గి ఒరునాళ్ నీ అన్దో।
కాణవారాయ్ కరునాయిఱు ఉదిక్కుమ్। కరు మా మాణిక్కమ్।
నాళ్ నన్మలైపోల్ శుడర్ శోది। ముడిశేర్ శెన్ని అమ్మానే॥ 371

**THIRUVAIMOZHI 8-5**
**MAYAKKUTTA**

## PASURAM 3,4




### 8-5-3





3. ముడిశేర్ శెన్ని అమ్మా! నిన్ మొయ్ పూమ్‌త్తామ తణ్ తుழாయ్।
కడిశేర్ కణ్ణి ప్పెరుమానే। ఎన్తెన్ఱు ఏజ్గి అழுదక్కాల్।
పడిశేర్ మకరక్కుழைగళుమ్। పవళవాయుమ్ నాల్ తోళుమ్।
తుడిశేర్ ఇడైయుమమైన్దతు। ఓర్ తూ నీర్ ముగిల్ పోల్ తోన్ఱాయే॥ 3717





**3-7-2023**

### 8-5-4

4. తూనీర్ ముగిల్‌పోల్ తోన్ఱుమ్। నిన్ శుడర్‌కొళ్ వడివుమ్ కనివాయుమ్।
తేనీర్ క్కమలక్కణ్గళుమ్। వన్దు ఎన్ శిన్దై నిఱైన్దవా।
మానీర్ వెళ్ళిమలై తన్ మేల్। వణ్ కార్ నీలముగిల్ పోల।
తూనీర్ కడలుళ్ తుయిర్ వానే। ఎన్దాయ్ శొల్లమాట్టేనే॥ 3718

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**PIC'S CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

అందరూ జ్ఞానం కావాలని కోరుకుంటే ఆళ్వార్లు అజ్ఞానం కావాలని కోరుకుంటున్నారు! ఎందుకు?!

తి.మొ.(8-5-3) పాశురంలో "ఆధిరాజ్య సూచకమైన కిరీటమును శిరస్సున దాల్చిన ఓ స్వామీ! నీకు (తగినట్లు) దట్టమైన అందమైన చల్లనైన పరిమళము కలదైన మిక్కిలి ప్రకాశవంతమైన తిరుత్తుழாయి మాలను ధరించిన సర్వేశ్వరుడా! అని పలుమార్లు చెప్పి, ఎలుగెత్తి ఏడ్చిన యెడల.. దివ్యతిరుమేనితో చేరియున్న మకరకుండలములను, పగడము వంటి తిరుఅధరమును, చతుర్భుజములను, ఒకవాయిద్యంతో సమమైన సన్నని మధ్యభాగం (నడుము)తో ఉన్న విలక్షణమైన నిర్మలనీటితో నిండిన మేఘము వలె సేవ సాయించవలెను" అంటూ అర్థిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-5-4) పాశురంలో "గొప్ప జలాలతో కూడిన (క్షీర)సాగర మధ్యమందు వెండికొండ (ఆదిశేషుని) మీద అందమైన దట్టమైన నల్లని మేఘం వలె శయనించిన శేషశాయి! నా స్వామీ! స్వచ్ఛమైన నీటితో నిండిన మేఘము వలె తేజోవంతమైన నీ దివ్యతిరుమేని, పండు వంటి తిరుఅధరము, తేనె వంటి భోగ్యమైన నీటితో ఉన్న తామరల వంటి తిరునేత్రములు, వచ్చి నా మనసున నిండిపోయిన విధమును చెప్పలేను" అంటూ తల్లడపడుతున్నారు ఆళ్వార్లు.

THIRUVAIMOZHI 8-5
MAYAKKUTTA

# PASURAM 5,6










## 8-5-5





5. శొల్లమాట్టేనడియేన్। ఉన్ తుళఙ్గుశోది తిరుప్పాదమ్।
ఎల్లైయిల్ శీర్ ఇళఞ్ఞాయిఱు। ఇరణ్డుపోల్ ఎన్ ఉళ్ళవా।
అల్లలెన్నుమ్ ఇరుళ్ శేర్ దఱ్కు। ఉపాయమెన్నే। ఆழிశూழ்
మల్లై ఞాలమ్ ముழுదుణ్డ। మా నీర్ కొణ్డల్వణ్ణనే॥ 3719

తి.మొ.(8-5-5) పాశురంలో "బాగా నీటితో నిండిన మేఘము వంటి వర్ణము కలవాడు, సముద్ర పరివేష్టితమైన మహాపృథ్విని సంపూర్ణముగా ఆరగించినవాడైన ఓ స్వామీ! ప్రకాశవంతమైన తేజస్సు కల నీ తిరువడిగళ్ళు అంతులేని అందంతోనున్న ఇరువురు బాలాదిత్యుల వలె నా మనసునందున్న విధము దాసుడనైన నేను చెప్పలేను; దుఃఖమని చెప్పబడే (అజ్ఞానమనే) చీకటిని చేరుటకు ఉపాయమేది!?" అంటూ దర్శనమివ్వకపోయినా కనీసం మరచిపోయే ఉపాయమైనా కృప చేయమంటున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-5-6) పాశురంలో "మేఘవర్ణుడా! కుంభనృత్యం చేసేవాడా! పాపినైన నాకు నేత్రము వంటి శ్రీకృష్ణపరమాత్మా! నా అణ్డాధిపతి! అంటూ నన్నేలమని మొరపెడుతున్నాను అయ్యో! పరమపదమందైనా, భూమి మీదైనా, సమృద్ధమైన నీరు కల క్షీరాబ్ధియందైనా, మరెక్కడైనా, (నీ కైంకర్యమునందు) చపలుడనైన నేను నీ శ్రీపాదపద్మములు దర్శించే విధంగా ఒక్కరోజు వచ్చి సేవ సాయించవయ్యా!" అంటూ ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.

తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం

3-7-2023







## 8-5-6











PICS CREDIT
ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

6. కొణ్డల్వణ్ణా కుడక్కూత్తా। వినైయేన్ కణ్ణా కణ్ణా। ఎన్
అణ్డవాణా ఎన్ఱు ఎన్నై। ఆళ కూప్పిట్టు అழைత్తక్కాల్।
విణ్ణన్మేల్ తాన్ మణ్మేల్ తాన్। విరినీర్ క్కడల్ తాన్ మఱ్ఱుత్తాన్।
తొణ్డనేన్ ఉన్కழల్ కాణ। ఒరునాళ్ వన్దు తోన్ఱాయే॥ 372

**THIRUVAIMOZHI 8-5**
**MAYAKKUTTA**

# PASURAM 7,8,9





**8-5-7**





7. వన్దు తోన్రాయ్ అన్రేల్। ఉన్ వైయమ్ తాయ మలరడిక్కీ్॒ర్।
మున్దివన్దు యాన్నిఱ్ప। ముకప్పేకూవి ప్పణికొళ్ళాయ్।
శెన్దణ్ కమల క్కణ్ కైకాల్। శివన్దవాయ్ ఓర్ కరునాయిఱు।
అన్దమిల్లా క్కదిర్ పరప్పి। అలర్న్దతొక్కుమ్ అమ్మానే॥

## 4-7-2023

ఆశ్రిత రక్షకుడైన స్వామి.. దర్శనమాత్రాన్నే ఆశించే తమను రక్షిస్తాడో లేదో అంటున్న ఆళ్వార్లు!

తి.మొ.(8-5-7) పాశురంలో "ఎర్రని చల్లని అరవిందముల వంటి తిరునేత్రములు, శ్రీహస్తములు, శ్రీపాదములు, ఎర్రని తిరుఅధరములు కల అద్వితీయమైన నల్లని సూర్యుడు వలె అంతులేని కిరణములను వ్యాపింపచేసి వికసించినట్లున్న ఓ స్వామీ! వేంచేసి నీ దర్శనాన్ని అనుగ్రహించు, అట్లు సంకల్పం లేకపోతే భూమిని కొలిచిన నీ శ్రీపాదపద్మముల క్రింద ముందుగా వచ్చి నేను నిలిచే విధంగా నీ ఎదుటకు పిలిచి కైంకర్యమును స్వీకరించు" అంటూ ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-5-8) పాశురంలో "గుణవంతులైన పఞ్చపాండవుల పక్షపాతివై, ఆనాడు (కురుక్షేత్ర యుద్ధసమయంలో) నూరుగురు కౌరవులు సమూలంగా నశించే విధంగా (రణరంగంలో) ప్రవేశించిన విలక్షణమైన రథమునకు అద్వితీయ సారథి అయినవాడా! (మేఘము) స్వామి దివ్యతిరుమేనితో సమానముగా ఉంటుందని నా మనస్సు శిథిలమై, ప్రతిరోజూ గుంపులుగా చేరిన మేఘముల యొక్క సమూహములను చూసినప్పుడల్లా నేను బాధపడుతున్నాను, (నీవేమో) వేంచేయుట లేదు, ఇదేనా స్నేహము?!" అంటూ శిథిలమవుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-5-9) పాశురంలో "ఇదేనా నీ స్నేహము?! ఉజ్వలమైన చక్రమును ఆయుధముగా ధరించినవాడా! వాహనముగా ఉన్న విశాలమైన రెక్కలు కల గరుడాళ్వార్లను ధ్వజముగా ఎత్తినవాడా! అని అంటూ వెక్కి వెక్కి రోదిస్తున్న నా విషయమై.... ఈ మహాపృథ్వి భారమును తీర్చుటకు తేనెలూరే తోటలు కల ఉత్తరమధురలో జన్మించిన ఆశ్చర్యచేష్టితుడైన శ్రీకృష్ణస్వామి ఏమి చేయాలనుకుంటున్నాడో!" అంటూ చింతిస్తున్నారు ఆళ్వార్లు.









**8-5-8**







తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

8. ఒక్కుమమ్మానురువమెన్రు। ఉళ్ళమ్ కుళ్ళైన్దు నాళ్ నాళుమ్।
తొక్క మేగప్పల్ కుళ్ళాఙ్గళ్। కాణున్దోఱుమ్ తొలైవన్ నాన్।
తక్కఐవర్ తమక్కాయన్రు। ఈరైమ్బదిన్మర్ తాళ్ శాయ।
పుక్కనల్ తేర్ తనిప్పాగా। వారాయ్ ఇదువో పొరుత్తమే॥










**8-5-9**



**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI**
**GUNTUR**

9. ఇదువో పొరుత్తమ్ మిన్ ఆళ్ళిప్పడైయాయ్। ఏఱుమ్ ఇరుమ్శిఱైప్పుళ్।
అదువే కొడియా ఉయర్త్తానే। ఎన్రెన్రు ఏఙ్గి అళ్ళుదక్కాల్।
ఎదువేయాక క్కరుదుఙ్గొల్। ఇమ్మాఞాలమ్ పొఱై తీర్ప్పాన్।
మదు వార్ శోలై ఉత్తరమదురై। పిఱన్ద మాయనే॥ 3723

**THIRUVAIMOZHI 8-5 MAYAKKUTTA**

# PASURAM 10,11





## 8-5-10





ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



10. పిఅన్ద మాయా పారతమ్ పొరుద మాయా। నీ ఇన్నే।
శిఅన్ద కాల్ తీ నీర్ వాన్ మణ్। పిఅవుమ్ ఆయ పెరుమానే।
కఅన్దపాల్ ఉళ్ నెయ్యేపోల్। ఇవఱ్ఱుళ్ ఎఙ్గుమ్ [1] కణ్డుకొళ్।
ఇఅన్దునిన్ఱ పెరుమాయా। ఉన్నై ఎఙ్గే కాణ్గేనే॥






## 6-7-2023






తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

## 8-5-11

*11. ఎఙ్గేకాణ్గేన్ ఈఙ్ తుழாయ్ అమ్మాన్ఱన్నై। యానెన్ఱెన్ఱు।
అఙ్గే తాழ్ఙ్ద శొల్ కళాల్। అన్దణ్ కురుకూర్ శడకోపన్।
శెఙ్గేழ் శొన్న ఆయిరత్తుళ్। ఇవైయుమ్ పత్తుమ్ వల్లార్ గళ్।
ఇఙ్గే కాణ ఇప్పిఅప్పే మకిழ్వర్। ఎల్లియుమ్కాలైయే॥

PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR



పాలల్లో నేతి వలె కంటికి కనపడని అంతర్యామి అయిన పరమాత్మ మరి ఎలా కనపడతాడు?!!
మనకు మన కర్మఫలాలు బాధాకరమైతే, ఆళ్వార్లకు బాధాకరమైనది ఏది?

తి.మొ.(8-5-10) పాశురంలో "అవతారాలను ధరించిన మాయావీ! భారతయుద్ధం నడిపిన ఆశ్చర్యభూతుడా! నీవింత సులభుడై ఉండీ కూడా గొప్పదైన వాయువు, అగ్ని, జలము, ఆకాశము, భూమి మిగిలిన వాటన్నింటికీ అంతర్యామి అయిన సర్వేశ్వరా! పిండిన పాలలో నెయ్యి వలె ఈ వస్తువులన్నింటి యందు చూడడానికి వీలులేని విధంగా దృష్టికి అగోచరుడవై వేంచేసి ఉన్న గొప్ప ఆశ్చర్యభూతుడా! నిన్ను ఎక్కడ సేవించగలను?!" అంటూ శ్రీమన్నారాయణుని దర్శించకుండానే తాము నశించిపోతామేమో అని అమితంగా దుఃఖిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-5-11) పాశురంలో "భోగ్యమైన తులసిని ధరించిన స్వామిని ఎక్కడ సేవించెదను?! అని అంటూ అంటూ అక్కడే (ఆ భగవద్విషయ భోగ్యతనందే) ప్రవణమైన (మునిగిన) శబ్దములతో... అందమైన చల్లని తిరుకురుకాపురికి అధీశులైన శ్రీమత్ శఠకోపమునులు చక్కని రీతిలో అనుగ్రహించిన వేయి పాశురాలలో ఈ పదిపాశురాలు అభ్యసించినవారు ఇక్కడే (ఈ లీలావిభూతిలోనే) (భగవద్గుణాలను) సేవించి, ఈ జన్మయందే రేయింబవళ్ళు (నిరతిశయంగా) ఆనందిస్తారు" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



యతిరాజనాథవల్లి గోష్ఠి
8-6
ఎల్లియుమ్
8-6
ఎల్లియుమ్


BOMMALA NALAYIRAM





## 8-6 ELLIYUM




## DASOHAM




తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం

PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



# THIRUVAIMOZHI 8-6 ELLIYUM

# AVATHARIKA, PASURAM 1,2,3




అప్పటి వరకు స్వామి ప్రత్యక్ష దర్శనం కావాలని పరితపించిన ఆళ్వార్లకు సర్వేశ్వరుడు నేరుగా కనపించాడా?!

తి.మొ.(8-6) ఎల్లియుమ్ అవతారిక: "ఆళ్వార్లు మిక్కిలి ఆర్తితో ఉన్న కారణంగా ఈ ఆర్తి కొంచెం తగ్గిన తర్వాత నేరుగా దర్శనమిద్దామని భావించిన సర్వేశ్వరుడు ముందుగా అద్భుతనారాయణుడుగా తిరుక్కడిత్తానమనే దివ్యదేశంలో సేవ సాయించగా ఆనందంతో తృప్తులయిన ఆళ్వార్లు ఈ తి.మొ.లో శ్రియఃపతి యొక్క కృతజ్ఞతాగుణాన్ని ప్రకాశింప చేస్తున్నారు."


తి.మొ.(8-6-1) పాశురంలో "రేయింబవళ్ళు తననే ధ్యానించి ఉజ్జీవించేలా మంచి (నిర్హేతుకమైన) అనుగ్రహములను మనకే ఇచ్చి కృప చేసేవాడు, పుష్పసహిత సుందరమైన చల్లని తులసిని కిరీటమునందు ధరించిన సర్వేశ్వరుడు నిత్యవాసం చేసే దివ్యదేశం - సంపన్నులు (నిరంతర భగవద్గుణానుభవపరులు) సుఖంగా వశించే తిరుక్కడిత్తానమే" అంటూ తమ ఆర్తి తీర్చడం కోసమే అద్భుతనారాయణుడు తిరుక్కడిత్తానమనే దివ్యదేశంలో వేంచేసి ఉన్నారని పరవశంతో పలుకుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-6-2) పాశురంలో "తిరుక్కడిత్తానము నందును, నా మనస్సునందునూ ఒకే విధంగా వ్యాపించి, నా లోపల నిత్యవాసము చేస్తున్న ఉపకారకుడే సుమా! ఆనాడు (రామ-రావణ యుద్ధమందు) గర్వంతో బుద్ధిహీనులైన రాక్షసుల శరీరము నశించే విధంగా బాణములను వర్షించిన అద్వితీయుడు" అంటూ అద్భుతనారాయణుడు తన ప్రతిబంధకములను తొలగించి తన హృదయమందు వాసమున్నారని ఆనందపడుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(8-6-3) పాశురంలో "ఒకరు, ఇద్దరు, ముగ్గురు అన్నట్లుగా అసురలకు కనిపించి, (అంతలోనే) సాటిలేని తన దివ్యతిరుమేనిని వారికి కనపడకుండా చేసి (వారిని అంతం చేసిన) రామచంద్రుడు,.. లక్ష్మీదేవి (కమలవల్లినాచ్చియార్) వేంచేసి ఉన్న వక్షస్థలము కల శ్రీవక్షస్కుడు (మాధవుడు),.. తిరుక్కడిత్తానమందు అమరికతో నిత్యవాసం చేస్తున్న ఆశ్చర్యభూతుడైన ఉపకారకుడు (నేను) తలచినప్పుడంతా మధురముగా ఉన్నాడు" అంటూ ఆనందిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




*1. ఎల్లియుమ్ కాలైయుమ్। తన్నై నినైన్దెழ।
నల్ల అరుళ్గళ్। నమక్కే తన్దరుళ్ శెయ్‌వాన్।
అల్లియన్తణ్ణన్తుழాయ్‌ముడి। అప్పనూర్
శెల్వర్కళ్ వాழுమ్। తిరుక్కడిత్తానమే॥





2. తిరుక్కడిత్తానముమ్ ఎన్నుడైచ్చిన్దైయుమ్।
ఒరుక్కడుత్తు। ఉళ్ళే ఉఱైయుమ్బిరాన్ కణ్డీర్।
శెరుక్కడుత్తు। అన్ఱు తిగైత్త వరక్కరై।
ఉరుక్కెడ। వాళి పొழிన్ద ఒరువనే॥

# 7-7-2023

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

## PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




3. ఒరువరిరువర్। ఓర్ మూవరెననిన్ఱు।
ఉరువుకరన్దు। ఉళ్ళున్దోఱుమ్ తిత్తిప్పాన్।
తిరువమర్మార్బన్। తిరుక్కడిత్తానత్తై।
మరువి ఉఱైగిన్ఱ। మాయప్పిరానే॥

THIRUVAIMOZHI 8-6
ELLAYIUM

# PASURAM 4,5,6



KUMBHA NARTHAKUDU





NITYASURULU

8-6 - 4,5,6



MADHAVUDU


















4. మాయప్పిరాన్। ఎనవల్వినై మాయ్న్దఱ।
నేశత్తినాల్। నెఞ్జమ్ నాడుకుడి కొణ్డాన్।
తేశత్తమరర్। తిరుక్కడిత్తానత్తై।
వాశ ప్పొழిల్ మన్ను। కోయిల్ కొణ్డానే॥

5. కోయిల్ కొణ్డాన్తన్। తిరుక్కడిత్తానత్తై।
కోయిల్ కొణ్డాన్। అదనోడు ఎన్నెఞ్జగమ్।
కోయిల్కొళ్। తెయ్ వమెల్లాం తొழ వైకున్దమ్
కోయిల్ కొణ్డ। కుడక్కూత్త అమ్మానే॥

6. కూత్త అమ్మాన్। కొడియేన్ ఇడర్ ముழுవుమ్।
మాయ్త్త అమ్మాన్। మదుశూద అమ్మాన్ ఉఱై।
పూత్త పొழిల్। తణ్ తిరుక్కడిత్తానత్తై।
ఏత్తనిల్లా। కుఱిక్కొణ్మిన్ ఇడరే॥

# 8-7-2023

తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం

PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

మన దుఃఖాలన్నీ పోవాలంటే ఏం చెయ్యాలి?

తి.మొ.(8-6-4) పాశురంలో "తేజోవంతమైన నిత్యసూరులకు ప్రాప్యమైనదై, పరిమళభరితమైన తోటలతో అమరియున్న తిరుక్కడిత్తానమును నిత్యవాసంగా స్వీకరించిన అద్భుతనారాయణుడే.. ఆశ్చర్యభూతుడైన ఉపకారకుడు, నా చెడుకర్మలు నశించేలా స్నేహంతో నా మనస్సనే దేశాన్ని వాసస్థానంగా చేసుకున్నాడు" అంటూ పరవశిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-6-5) పాశురంలో "కోవెలలు కల అనంత గరుడ విష్వక్సేనాది నిత్యసూరులు అందరూ ఆశ్రయించునట్లు శ్రీవైకుణ్ఠమును వాసస్థానంగా స్వీకరించిన కుంభనర్తకుడైన స్వామియే, తిరుక్కడిత్తానమును నిత్యవాసంగా స్వీకరించిన స్వామి... దానితో పాటుగా నా మనస్సును కూడా వాసస్థానంగా స్వీకరించాడు" అంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-6-6) పాశురంలో "మనోహరమైన దివ్యచేష్టితములు కల స్వామి, నా యొక్క (భగవద్విశ్లేష) దుఃఖము మొత్తాన్ని నశింప చేసిన స్వామి, మధుసూదనుడైన స్వామి... నిత్యవాసం చేసే పుష్పించిన తోటలతోనున్న చల్లని తిరుక్కడిత్తానము అనే దివ్యదేశమును స్తోత్రము చేస్తే దుఃఖములు నిలువవు (నశిస్తాయి), ఇది మనసున నిలపండి (విశ్వసించండి)" అని చేతనులకు ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.

**THIRUVAIMOZHI 8-6 ELLIYUM**

# PASURAM 7,8,9




**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**10- 7-2023**

7. కొణ్మి నిడర్కొడ। ఉళ్ళత్తుక్కొవిన్దన్।
మణ్ విణ్ ముழுదుం। అళన్ద ఒణ్ తామరై।
మణ్ణవర్ తామ్ తొழ। వానవర్ తామ్ వన్దు।
నణ్ణు। తిరుక్కడిత్తాన నకరే॥

అందరూ ఖచ్చితంగా చేయవలసిన తపస్సు ఏమిటి? ఎందుకు!?
సర్వేశ్వరుడు ఎందుకు తపస్సు చేసాడు?!! ఎలా చేసాడు!!!?
సంప్రదాయం అంటే ఏమిటి?

తి.మొ.(8-6-7) పాశురంలో "భూలోకవాసులు నమస్కరించే, నిత్యసూరులు వేంచేసి ఆశ్రయించే తిరుక్కడిత్తానమనే దివ్యదేశములోని గోవిందుని యొక్క... భూమ్యాకాశాలను సంపూర్ణముగా కొలిచిన అందమైన శ్రీపాదపద్మమును దుఃఖమంతా నశించేలా హృదయమందు ఉంచండి" అంటూ తలచిన మాత్రముననే సకలదుఃఖనాశిని అయిన తిరుక్కడిత్తానమనే దివ్యక్షేత్ర వైభవాన్ని తెలుపుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-6-8) పాశురంలో "పరమపదము, భూలోకము (లీలావిభూతి), క్షీరాబ్ధి ఇత్యాది వాసస్థానములైన దివ్యతిరుపతులు శ్లాఘ్యముగా ఉన్నవన్నీ మా మాయావివే అయినప్పటికీ నా మనస్సు మరియు తిరుక్కడిత్తానములోనూ దాయప్పతిగా (సంక్రమించిన విధంగా) వేంచేసి ఉన్నాడు" అంటూ అన్ని దివ్యదేశాలలో కన్నా తిరుక్కడిత్తానమనే దివ్యదేశములోని అద్భుత నారాయణుడు మరింత ఆనందంగా ఉన్నాడంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-6-9) పాశురంలో "అనాది సిద్ధములైనవి, మిక్కిలి శ్లాఘ్యమైనవి, దివ్యదేశాలన్నింటిలోనూ వేంచేసి నిత్యవాసము చేసే గోపకుల నాయకుడైన అద్భుతనారాయణుడు తేజోవంతమైన నిత్యసూరులకు కూడా ప్రాప్యమైన తిరుక్కడిత్తానము నందు సంకల్పమాత్రంగా (ఇచ్ఛామాత్రంగా) అమరికతో వేంచేసి ఉన్నాడు" అంటూ శ్రియఃపతికి తిరుక్కడిత్తానమనే దివ్యదేశము పట్ల ఇంత అభిమానానికి కారణం తమను పొందడమే అంటున్నారు ఆళ్వార్లు.




8. తాననగర్ గళ్। తలైచ్చిఅన్దు ఎజ్గెజ్గుం।
వానిన్ని లంకడల్। ముర్త్తుమెమ్మాయత్కే।
ఆనవిడత్తుమ్। ఎన్నెఞ్జమ్। తిరుక్కడి
త్తాననగరుమ్। తన తాయప్పదియే॥





**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

9. తాయప్పదిగళ్। తలైచ్చిఅన్దెజ్గెజ్గుం।
మాయత్తి నాల్మన్ని। వీర్త్తిరున్దాన్ ఉఱై।
తేశత్తు అమరర్। తిరుక్కడిత్తానత్తుళ్।
ఆయర్క్క అదిపతి। అఱ్పుతన్ తానే॥

**PASURAM 10,11**

## THIRUVAIMOZHI 8-6 ELLIYUM




10. అఱ్ఱుర్ద్ణనారాయణన్। అరివామనన్।
నిఱ్ఱుదుమేవి। ఇరుప్పదు ఎన్నెఞ్జగం।
నఱ్ఱుగళ్ వేదియర్। నాల్ మఱై నిన్ఱు అదిర్।
కఱ్ఱుకచ్చోలై। తిరుక్కడిత్తానమే॥

తి.మొ.(8-6-10) పాశురంలో "విలక్షణమైన (అనన్య ప్రయోజనులనే) కీర్తి కల వేదపండితుల యొక్క నిత్య చతుర్వేద ఘోషతో, కల్పవృక్షముల తోటలతో ఉన్న తిరుక్కడిత్తానమునందు వేంచేసిన అద్భుతుడు (ఆశ్చర్యభూతుడు), నారాయణుడు (బహూవ్రీహి-వాత్సల్యం), హరి, వామనుడు అయిన శ్రియఃపతి నిలిచేది, ఆదరించి ఉండేది నా మనస్సులోనే" అంటూ ఉప్పొంగిపోతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-6-11) పాశురంలో "తోటలతో చుట్టబడిన తిరుక్కడిత్తానమునందు నిత్యవాసం చేసే శ్రియఃపతి విషయమై ప్రాకార పరివేష్టితమైన తిరుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన పాలతో కూడిన అమృతము వలె ఉన్న వేయిపాశురాలలో ఈ పది పాశురాలు (అభ్యసించినందుకు) సంతోషించి, (వారిని) పైనున్న పరమపదమునకు చేర్చును" అని ఫలశృతి కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## 11-7-2023




*11. శోలై తిరుక్కడిత్తానత్తు। ఉఱై తిరుమాలై।
మదిళ్ కురుకూర్। చ్చడకోపన్ శొల్।
పాలోడముదన్న। ఆయిరత్తు ఇప్పత్తుమ్।
మేలైవైకున్దత్తు। ఇరుత్తుమ్ వియన్దే॥

**తాత్పర్యం అందించిన**
**పద్మజ గారికి దాసోహం**



**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**


యతిరాజనాథవల్లి గోష్ఠి
8-7
ఇరుత్తుమ్
8-7
ఇరుత్తుమ్


**BOMMALA NALAYIRAM**





# 8-7 IRUTTUM






## దాసోహం

తాత్పర్యం
అందించిన
పద్మజ గారికి
దాసోహం



PICS CREDIT
ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR





# IRUTTUM

## 8-7 AVATHARIKA

ADIYEN
NAMBURU SIRISHA
RAMANUJA DASI
GUNTUR

**THIRUVAIMOZHI 8-7**
**IRUTTUM**

**AVATHARIKA,**
**PASURAM 1,2**

గజేంద్రాళ్వాన్ ని రక్షించడం కన్నా గొప్పది ఏమిటి?!

తి.మొ.(8-7)ఇరుత్తుమ్ అవతారిక: "ఆళ్వార్ల ఆర్తి తీరునట్లు శ్రియఃపతి వారితో సంశ్లేషించగా అది కలా లేక భ్రమా అని సందేహించి, తదుపరి అది నిజమే అని తెలుసుకుని ప్రీతిపరవశులై ఈ ఇరుత్తుమ్ పాశురాలను అనుగ్రహించారు స్వామి నమ్మాళ్వార్లు"
తి.మొ.(8-7-1) పాశురంలో "శ్రియఃపతి సంతోషించి నన్ను తన స్పృహణీయమైన శ్రీపాదపద్మముల క్రిందకు చేర్చుకోవాలని అర్థించి, అనేక కాలములు పిలవగా, స్నేహము కల వామనుడు తానే (నా మదిలో) ప్రవేశించి నా మనోరథాన్ని తెలుసుకుని (నన్ను) కటాక్షిస్తూ వేంచేసి ఉన్నాడు" అంటున్నారు తమకు లభించిన కటాక్షమునకు సంప్రీతులైన ఆళ్వార్లు.
తి.మొ.(8-7-2) పాశురంలో "(పరాత్పరుడు) నా చంచలమైన మనసును ఏలేటువంటి లొంగని, క్రూరమైన పంచేద్రియములను క్షీణించి, నశించిపోయేలా కటాక్షిస్తూ మన్నికతో (నా మదిలో) వేంచేసి ఉన్నాడు; పెద్దపాదములు కల ఏనుగుకు కృప చేసిన సర్వేశ్వరుడు తాను (గజేంద్రాళ్వాన్ కు) ఇచ్చే అనుగ్రహమును ఇకపై నేను (గొప్పదిగా) తలచను" అంటూ గజేంద్రాళ్వాన్ రక్షణము కంటే కూడా పరమాత్మ తమను అనుగ్రహించినదే గొప్పదిగా భావిస్తున్నారు ఆళ్వార్లు.









8-7-1

*1. ఇరుత్తుమ్ వియన్దు ఎన్నై। తన్ పొన్ అడిక్కీఴ్ ఎన్ఱు।
అరుత్తిత్తు ఎనైత్తోర్। పలనాళ్ అఴైత్తేఱ్కు।
పొరుత్తముడై। వామనన్తాన్ పుకున్దు ఎన్దన్।
కరుత్తై ఉఱ। వీఱ్ఱి రున్దాన్ కణ్డుకొణ్డే॥

**13-7-2023**



**పంచేంద్రియాలు**
**8-7-2**




2. ఇరున్దాన్ కణ్డుకొణ్డు। ఎనదు ఏఴై నెఞ్జు ఆళుమ్।
తిరున్దాద ఓర్ ఐవరై। తేయ్న్దు అఱ మన్ని।
పెరుమ్ తాళ్ కళిఱ్ఱుక్కు। అరుళ్ శెయ్ద పెరుమాన్।
తరుమ్తాన్ అరుళ్తాన్। ఇనియాన్ అఱియేనే॥

**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**

**తాత్పర్యం అందించిన**
**పద్మజ గారికి దాసోహం**


**THIRUVAIMOZHI 8-7 IRUTTUM**

**PASURAM 3,4,5**

ఏ కోరికా లేని అవాప్తసమస్తకాముడైన పరాత్పరుడు దేనిని పొంది ఆనందిస్తున్నాడు?

తి.మొ.(8-7-3) పాశురంలో "(మునుపు నా ఇంద్రియవశ్యతను పోగొట్టిన) అనుగ్రహము కూడా ఇప్పుడు నేను గొప్పదిగా అనుకోను, (ఎందుకంటే) ఆ శ్రియఃపతి నాలో ఉన్న అజ్ఞానాంధకారాన్ని నశింపచేయడమే కాక, ఇది కాకుండా ఇంకొక పురుషార్థం ఉందా అంటే ముల్లోకములలోనూ మరో పురుషార్థము లేదు అన్నవిధంగా వేంచేసి ఉన్నాడు, (అని కొంచెం ఆలోచించి) ఇది నా భ్రమయేమో? తన ఆశ్చర్యకరమైన చేష్టలతో భ్రమింపచేసాడేమో?" అంటూ అవాప్తసమస్తకాముడైన స్వామి తమ పట్ల చూపుతున్న వ్యామోహానికి ఆశ్చర్య చకితులవుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-7-4) పాశురంలో "గోపాలుడు, నిత్యసూరులకు సింహము వంటి శ్రేష్ఠుడు అయిన నా స్వామి నన్ను వంచించి, ఆశ్చర్యకరమైన భ్రమింపచేసే పనులు చేయడు; తన యొక్క పరిశుద్ధమైన ఉజ్వలమైన దివ్యమఙ్గళ విగ్రహాన్ని నాలో ఉంచుట ద్వారా లోకమంతా ప్రసిద్ధమయ్యేలా తన దివ్యమైన (నిర్హేతుక) అనుగ్రహాన్ని కురిపించాడు" అంటూ సర్వేశ్వరుని అనుగ్రహంలో సందేహమే లేదంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-7-5) పాశురంలో "ప్రకాశించే తన దివ్యమైన (నిర్హేతుక) అనుగ్రహమును కురిపించి, (నాచే తి.మొ. పాడించుకోవడమనే ఫలమును గురించి) లోకులు కొనియాడేలా తాను (వారికి) చూపి, ఆ కీర్తిని (నాకు) ఇచ్చి, నాలో ఉజ్వలమైన మాణిక్యపర్వతం వలె ఒప్పుతూ నిలిచాడు; (అందుకే శ్రియఃపతి నా హృదయమందు అత్యాదరంతో స్థిరంగా వేంచేయుట అనే) కీర్తిని తప్ప (స్వామి యొక్క) వేరొక కీర్తి (మునుపు చెప్పిన నా ఇన్ద్రియవశ్యతను, అజ్ఞానాంధకారాన్ని పోగొట్టాడు అనే కీర్తి మొదలైనవాటి) ని తలచను" అంటున్నారు ఆళ్వార్లు.

**8-7-3**





3. అరుళ్ తాన్ ఇనియాన్ అఱియేన్। అవన్ ఎన్నుళ్।
ఇరుళ్ తాన్ అఱ వీర్ట్రిరున్దాన్। ఇదువల్లాల్।
పొరుళ్ తాన్ ఎనిల్। మూవులగుమ్ పొరుళ్ అల్ల।
మరుళ్తాన్ ఈదో। మాయ మయక్కు మయక్కే।

**13-7-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**






**8-7-4**

4. మాయ మయక్కు మయక్కాన్। ఎన్నై వఞ్జిత్తు।
ఆయన్ అమరర్క్కు। అరియేఱు ఎనదమ్మాన్।
తూయశుడర్ చ్చోదిత్తనదు। ఎన్నుళ్ వైత్తాన్।
తేశమ్ తికழுమ్। తన్తిరు అరుళ్ శెయ్దే॥

**8-7-5**





5. తికழுమ్ తన్ తిరు అరుళ్ శెయ్దు। ఉలకత్తార్
పుకழுమ్ పుకழ్। తానదు కాట్టి। త్తన్దు। ఎన్నుళ్
తికழுమ్। మణిక్కున్ఱమొన్ఱే। ఒత్తునిన్ఱాన్।
పుకழுమ్ పుకழ்। మఱ్ఱెనక్కుమోర్ పొరుళే॥

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 8-7 IRUTTUM**

# PASURAM 6,7,8







8-7-6



6. పొరుళ్ మఱ్ఱు ఎనక్కుమ్ ఓర్ పొరుళ్ తన్నిల్ శీర్క్క
తరుమేల్ పిన్నైయార్క్కు అవన్ తన్నై క్కొడుక్కుమ్
కరుమాణిక్కక్కున్ఱత్తు త్తామరైపోల్
తిరుమార్బుకాల్కణ్ కై శెవ్వాయున్దియానే॥


**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

పరమాత్మను పొందడానికి మనలో రుచి ఉంటే సరిపోతుందా!?
ఆళ్వారాచార్యుల అనుష్ఠానం నుండి మనం ఏమి నేర్చుకోవాలి?!!

తి.మొ.(8-7-6) పాశురంలో "నీలమాణిక్య పర్వతం పైనున్న తామరల వంటి లక్ష్మీ వాసమైన తిరువక్షస్థలము, తిరువడిగళ్ళు, తిరునేత్రములు, శ్రీహస్తములు, ఎర్రని తిరుఅధరములు, తిరునాభితో శోభిల్లే స్వామి... మిగిలిన పురుషార్థాలలో శ్లాఘ్యమైన ఒక పురుషార్థాన్ని నాకు ఇస్తే, మరి తనను తాను ఎవరికి ఇచ్చుకుంటాడు!?", అందుకే పరమప్రీతితో శ్రియఃపతి తమను వదల లేక తన దివ్యమఙ్గళ తిరుమేనితో సహా తమ మదిలో నిలిచారు అంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-7-7) పాశురంలో "ఎర్రని తిరుఅధరములు, తిరునాభి, తెల్లని తిరుపలువరుస, ఉజ్వలమైన కుండలములు (కర్ణములు), వీనితో కూడిన సమస్త అవయవముల యొక్క కాంతి మరియు తనతో సహా (ఒకదాని కంటే ఒకటి) ముందుకు వచ్చి (నన్ను) చుట్టుకోగా, రాగరంజితమైన తిరుఅధరముల మీద విలసిల్లే మందహాసంతో నా మనస్సులో వేంచేసిన ఆ విధమును తప్ప వేరొక అనుగ్రహాన్ని నేనెరుగను" అంటూ శ్రీన్నారాయణుడు తమను కలిసిన ఆనందంతో తృప్తుడై చిరునవ్వులు చిందిస్తున్న విధమును అభివర్ణిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-7-8) పాశురంలో "(ప్రళయ సమయంలో) ముల్లోకములను తన తిరు ఉదరమందు ఉంచుకున్న సర్వేశ్వరుడు చిన్నవాడనైన నా హృదయమందు వేంచేసి ఉన్నాడు.. (దానికి కారణం) వేరే అనుగ్రహము ఎరుగను, నన్నేలే ఉపకారకుడు తాను అనుగ్రహింప తగినవారికి నిర్హేతుకముగానే కృప చేస్తాడు" అంటూ తమతో కలవడానికి పరాత్పరుని నిర్హేతుక కృపయే కారణమంటున్నారు ఆళ్వార్లు.











8-7-7

**15-7-2023**

7. శెవ్వాయ్ ఉన్ఱి వెణ్ పల్ శుడర్ క్కుఴై తన్నోడు
ఎవ్వాయ్ శుడరుమ్ తమ్మిల్ మున్వలాయ్ క్కొళ్ళ
శెవ్వాయ్ మఱువలోడు ఎనదు ఉళ్ళత్తు ఇరున్ద
అవ్వాయన్ఱి యానఱియేన్ మఱ్ఱు అరుళే॥








8-7-8

**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**

8. అఱియేన్ మఱ్ఱుఅరుళ్ ఎన్నై ఆళుమ్ పిరానార్
వెఱిదే అరుళ్ శెయ్వర్ శెయ్వార్ గట్కు ఉగన్దు
శిఱియేనుడై శిన్దైయుళ్ మూవులగమ్ తన్
నెఱియా వయిర్రిల్ కొణ్డు నిన్ఱొఴిన్దారే॥

# THIRUVAIMOZHI 8-7
# IRUTTUM








**8-7-9**



పరమాత్మ మనల్ని అనుగ్రహిస్తానంటే మనం ఏమి చెయ్యాలి?!
అలలతో కూడిన సముద్రంలో సుకుమారమైన శేషశాయి ఎలా శయనించాడు?
ఆదిశేషుడు పడగలు ఎలా విప్పాడు?

తి.మొ.(8-7-9) పాశురంలో "కడుపున పెట్టుకుని కాపాడేవారిని (క్షత్రియాదులను), వారిని గర్భమందుంచుకుని రక్షించే బ్రహ్మేంద్రాదులను, వారందరితో పాటు ముల్లోకములను కూడా (ప్రళయ సమయమందు) తన తిరుఉదరమందు ఉంచుకుని, ముందున్న విధంగానే (నిర్వికారుడై) వేంచేసి ఉన్న ఆశ్రిత వ్యామోహశీలుడిని నా హృదయమందు సమ్మతితో వేంచేపు చేసుకుని అమరి ఉండేలా చేసుకున్నాను" అంటూ సర్వేశ్వరుని రాకకు తమ అనుమతి తెలుపుట వినా తాము ఏ ప్రయత్నమూ చేయలేదంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-7-10) పాశురంలో "(శ్రీమన్నారాయణుని సౌకుమార్యానికి) తగిన విధంగా అలలు నిరంతరంగా కొడుతుంటే చల్లని క్షీరసాగరమందు విశాలమైన ఫణములు కలవారూ, (స్వామి మార్దవమునకు) తగినవారూ, తేజస్సు కలవారూ అయిన ఆదిశేషుని పర్యంకంగా చేసుకుని పవళించిన మన స్వామిని నా హృదయమందు సమ్మతితో వేంచేపు చేసుకున్నాను, ఇకపై ఎప్పుడూ ఎక్కడా విడిచి పెట్టను, దుఃఖించను" అంటున్నారు ఆళ్వార్లు.

9. వయిర్ట్రిల్ కొణ్ణు। నిన్ఱొழிన్దారుమ్ యవరుమ్।
వయిర్ట్రిల్ కొణ్ణు నిన్ఱు। ఒరు మూవులగుమ్। తమ్
వయిర్ట్రిల్కొణ్ణు। నిన్ఱ వణ్ణమ్ నిన్ఱమాలై।
వయిర్ట్రిల్కొణ్ణు। మన్నవైత్తేన్ మదియాలే॥

తి.మొ.(8-7-11) పాశురంలో "ఉజ్వలమైన తిరుఅనన్తాళ్వాన్ పై శయనించిన మనస్వామియైన శ్రియఃపతి యొక్క తిరువడి చేరు విధంగా అందమైన తిరుకురుకాపురికి నాథులైన శ్రీమత్ శఠకోపమునులు మన సంసారమును పోగొట్టుటకై సాయించిన వేయి పాశురాలలో ఈ పది పాశురములు (అభ్యసించినవారి) జన్మ మిక్కిలి క్షీణించి, నశించే విధంగా తన ఎర్రని చూపులతో కటాక్షించును" అంటూ ఈ తి.మొ. జన్మరాహిత్యమైన పరమపదాన్ని ప్రసాదిస్తుందని ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.





**8-7-10**



**16-7-2023**


**PASURAM 9,10,11**

10. వైత్తేన్మదియాల్। ఎనదుళ్ళత్తగత్తే।
ఎయ్త్తేయొழிవేనల్లేన్। ఎన్ఱు మెప్పోదుం।
మొయ్త్తు ఏయ్ తిరైమోదు। తణ్ పాఱ్కడలుళాల్।
పైత్తు ఏయ్ శుడర్ పామ్బు అణై। నమ్ పరనైయే॥


**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**PIC'S CREDIT**


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**












**8-7-11**

*11. శుడర్ పామ్బు అణై నమ్ పరనై। తిరుమాలై।
అడిచ్చేర్ వగై। వణ్ కురుకూర్ చ్చడకోపన్।
ముడిప్పాన్ శొన్న ఆయిరత్తు। ఇప్పత్తుమ్ శన్మమ్
విడ। తేయ్న్దఱ నోక్కుమ్। తన్ కణ్గళ్ శివన్దే॥



యతిరాజనాథవల్లి గోష్ఠి
8-8
కణ్గళ్
8-8
కణ్గళ్



**BOMMALA NALAYIRAM**



**8-8-KANGAL**







# DASOHAM

**తాత్పర్యం అందించిన**
**పద్మజ గారికి దాసోహం**






**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU**
**SIRISHA RAMANUJA**
**DASI GUNTUR**



# 8-8 KANGAL AVATHARIKA











## 8-8-1










ఎందుకు ఆళ్వార్లు పరమాత్మ గుణములకు కాక సౌందర్యానికి వశపడ్డారు? మనం పరాత్పరుని గుణాలను చూడాలా? సౌందర్యాన్నా??

తి.మొ.(8-8) కణ్గళ్ అవతారిక: "సర్వేశ్వరుని మహిమను, తమ నైచ్యాన్ని అనుసంధించి పరాత్పరునికి దూరమవ్వాలని ఆళ్వార్లు ప్రయత్నిస్తారేమో అని ఆలోచించి శ్రియఃపతి ఆళ్వార్లకు ఆత్మస్వరూపాన్ని దర్శింప చేసేసరికి ఆళ్వార్లు తృప్తులయ్యి ఈ తి.మొ.ని అనుగ్రహించారు"
తి.మొ.(8-8-1) పాశురంలో "ఎర్రని విశాలమైన తిరునేత్రములు, ఎర్రని (పండు వలె) పండిన తిరుఅధరము, (అధరముల) లోపల ప్రకాశించే కాంతివంతమైన తెల్లని దంతములు, ఉజ్వలంగా చలించే మకరకుండలములు కలవాడు; మేఘము వంటి కాంతి కలవాడు; ఉజ్వలమైన కిరీటము కలవాడు; చతుర్భుజములు, శార్ఙ్గము అనే వంగిన విల్లు, పాఞ్చజన్యము అనే అందమైన శంఖము, కౌమోదకీ అనే గద, నందకము అనే ఖడ్గము, సుదర్శనము అనే చక్రము కల సాటిలేని సర్వేశ్వరుడు దాసుడనైన నాలో ప్రకాశిస్తున్నాడు" అంటూ శ్రియఃపతి యొక్క స్పృహణీయమైన దివ్యమఙ్గళ తిరుమేని సౌందర్యాన్ని అనుభవిస్తున్నారు ఆళ్వార్లు.

*1. కణ్గళ్ శివన్దు పెరియవాయ్। వాయుమ్ శివన్దు కనిన్దు। ఉళ్ళే
వెణ్పల్ ఇలగు శుడర్ ఇలగు। విలగు మకరకుణ్డలత్తన్।
కొణ్డల్ వణ్ణన్ శుడర్ ముడియన్। నాన్గుతోళన్ [1] కుని శార్ఙ్గన్।
ఒణ్ శఙ్గ కదై వాళ్ ఆழியాన్। ఒరువన్ అడియేన్ ఉళ్ళానే॥

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


## 4-8-2023


PIC'S CREDIT
ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

**THIRUVAIMOZHI 8-8**
**KANGAL**

# PASURAM 2,3







**8-8-2**



2. అడియేనుళ్ళాన్ ఉడల్ ఉళ్ళాన్। అణ్డత్తగత్తాన్ పుఱత్తుళ్ళాన్।
పడియే ఇతువెన్ఱు ఉరైక్కలామ్। పడియనల్లన్ పరమ్బరన్।
కడిశేర్ నాట్రత్తుళ్ ఆలై। ఇన్బత్తున్బక్కழி నేరై।
ఒడియా ఇన్బ ప్పెరుమైయోన్। ఉణర్విలుమ్బరొరువనే॥




**8-8-3**






3. ఉణర్విలుమ్బర్ ఒరువనై। అవనదరుళాలుఱల్ పొరుట్టు। ఎన్
ఉణర్వినుళ్ళే ఇరుత్తినేన్। అదువుమ్ అవనదు ఇన్నరుళే।
ఉణర్వుమ్ ఉయిరుమ్ ఉడమ్బుమ్। మట్రులప్పిలనవుమ్ పழுదేయామ్।
ఉణర్వై ప్పెఱ ఊర్న్దు ఇఱవేఱి। యానుమ్ తానాయ్ ఒழிన్దానే॥ 3750

## 5-8-2023

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

ఆత్మకు జ్ఞానము, ఆనందం, శేషత్వము(దాసత్వము) అనే లక్షణాలలో ఏది ముఖ్యము?

తి.మొ.(8-8-2) పాశురంలో "అండములలోని సకల పదార్థములకు, అండముల బయట ఉండే (మహదాదులు) అన్నింటి యందును అంతర్యామియైనవాడు; ఇదే స్వామి యొక్క స్వభావము అని చెప్పనలవి కానివాడు; నిరుపమానమైనవాడు; పరాత్పరుడు; తేనెనిండిన పుష్పములోని శ్లాఘ్యమైన పరిమళము వలె (అల్పత్వ-అస్థిరత్వాది దుఃఖమిశ్రితము లేని) దోషరహితమైన ఆనందంతో, అదీ కూడా విచ్ఛిత్తి లేని నిత్యమైన నిరతిశయమైన ఆనందము కలవాడు; జ్ఞానమునందు మేలైనవాడు; అద్వితీయుడు అయిన శ్రియఃపతి... దాసుడనైన నా హృదయంలోను, (నీచమైన) నా శరీరమందును వేంచేసి ఉన్నాడు" అంటూ తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-8-3) పాశురంలో "జ్ఞానాధికులైన నిత్యసూరులకు నిర్వాహకుడు, అద్వితీయుడు అయిన సర్వేశ్వరుని అనుగ్రహం చేతనే (ఆ స్వామిని) పొందాలని నా జ్ఞానములో ఆయనను నిలుపుకున్నాను, అది కూడా ఆ శ్రియఃపతి యొక్క భోగ్యమైన (నిర్హేతుక) కృపయే; జ్ఞానము, ప్రాణము, శరీరము, ఇంతకంటే మిగిలిన అనేకమైన మహదాది తత్త్వములు అన్నీ హేయమైనవి అనే జ్ఞానం పొందేవిధంగా నన్ను నడిపించి, చివరిదాకా నెరవేర్చి, నేనూ తానే అయి ఉన్నాడు అనే జ్ఞానము కలుగచేసాడు" అంటూ సర్వేశ్వరుని నిర్హేతుక కృప కారణంగా "నేను" అంటే అంతర్యామిగా ఉన్న పరమాత్మ వరకు అర్థం చేరుతుందని తెలిసేలా ఆత్మస్వరూప జ్ఞానాన్ని ఆ స్వామి అనుగ్రహించాడు అంటున్నారు ఆళ్వార్లు.

**PIC'S CREDIT**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI 8-8 KANGAL



# PASURAM 4,5







8-8-4



Chinnajeeyar.org Visit

Antaryami (God within) or
Archa murthi (God as Deity)...





ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

4. యానుమ్ తానాయ్ ఒழிన్దానై। యాదుమ్ యవర్క్కుమ్ మున్నోనై।
తానుమ్ శివనుమ్ పిరమనుమాగి పణైత్త తనిముదలై।
తేనుమ్ పాలుమ్ కన్నలుమ్। అముదుమాగి తిత్తిత్తు। ఎన్
ఊనిల్ ఉయిరిల్ ఉణర్వినిల్। నిన్ఱ ఒన్ఱై ఉణర్న్దేనే॥ 3751






8-8-5

# 6-8-2023

తి.మొ.(8-8-4) పాశురంలో "నేను కూడా తానె అయి ఉన్నవాడు; అన్నింటి కన్నా (సకల అచేతనములకన్నా), అందరికన్నా (సమస్త చేతనులకన్నా) ముందున్న కారణభూతుడు; తానుగాను, రుద్రుడుగాను, బ్రహ్మగాను అయ్యి (బ్రహ్మరుద్రులకు అంతర్యామిగానూ, వారి నడుమ విష్ణువుగాను ఉండి) లోకములను సృజించిన అద్వితీయ కారణభూతుడు... తేనె, పాలు, పటికబెల్లం, అమృతము వలె భోగ్యంగా భావించి నా శరీరమందును, ప్రాణమందును, జ్ఞానమందును నిలచిన ఒక తత్త్వాన్ని (నా ఆత్మను శరీరంగా కల స్వామిని) తెలుసుకున్నాను" అంటూ ఆత్మస్వరూపమును తెలియచేయడమే కాక తమ ఆత్మను ఆద్యంతము ప్రీతిగా స్వీకరించాడు పరమాత్మ అంటున్నారు ఆళ్వార్లు.









తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం

5. నిన్ఱ ఒన్ఱై ఉణర్ న్దేనుక్కు। అదనుళ్ నేర్మై అదువిదు ఎన్ఱు।
ఒన్ఱు మొరువర్కు ఉణరలాగాదు। ఉణర్న్దు మేలుమ్ కాణ్బరిదు।
శెన్ఱు శెన్ఱు పరమ్పరమాయ్। యాదుమిన్ఱి తేయ్న్దఱ్ఱు।
నన్ఱు తీదెన్ఱు అఱివరిదాయ్। నన్ఱాయ్ ఞానమ్ కడన్దదే॥ 375

PIC'S CREDIT
ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

తి.మొ.(8-8-5) పాశురంలో "ఆత్మయొక్క వైలక్షణ్యము ఆవిధంగా... ఈవిధంగా ఉంటుంది అని కొంచెము కూడా ఏ ఒక్కరికీ తెలుసుకొనుట సాధ్యము కాదు, ఒకవేళ తెలుసుకోగలిగినా దర్శించుట మాత్రము దుర్లభము; పరంపరగా పోయి పోయి (అన్నమయ, ప్రాణమయ, మనోమయ కోశములను దాటి విజ్ఞానమయకోశము అనే జీవాత్మను చేరుటలో), ఏమీ (ప్రకృతి సంబంధము) లేకుండా, సవాసనగా (ఈ ప్రకృతి సంబంధమును) వదలి, మంచిది అనీ, చెడ్డదనీ తెలుసుకోవడానికి అశక్యమై, విలక్షణమైన ఇంద్రియజ్ఞానమునకు కనబడని

THIRUVAIMOZHI 8-8 KANGAL

# PASURAM 6,7















## 8-8-6




6. నన్రాయ్ ఞానమ్ కడన్దుపోయ్। నల్ ఇన్దిరియమెల్లామ్ ఈర్త్తు।
ఒన్రాయ్‌క్కిడన్ద అరుమ్ పెరుమ్ పాழி। ఉలప్పిల్ అదనై ఉణర్న్దుణర్న్దు
శెన్రు ఆఙ్గు ఇన్బుత్తున్బఙ్గళ్। శెర్రు క్కళైన్దు పశై అర్రాల్।
అన్రే అప్పోదే వీడు। అదువే వీడు వీడామే॥ 37











## 7-8-2023






## 8-8-7




తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

7. అదువే వీడు వీడు పేర్రు। ఇన్బమ్ తానుమదు తేఱి।
ఎదువేతానుమ్ పర్రు ఇన్రి। యాదుమ్ ఇలికళాకిల్కిల్।
అదువే వీడు వీడు పేర్రు। ఇన్బమ్‌దానుమ్ అదు తేఱాదు।
ఎదువే వీడు ఏదు ఇన్బమెన్రు। ఎయ్‌త్తార్ ఎయ్‌త్తార్ ఎయ్‌త్తారే॥

అష్టాంగయోగం ద్వారా ఏమి లభిస్తుంది? మధ్యలో సందేహిస్తే ఏమవుతుంది?ఇంద్రియనిగ్రహం అంటే ఏమిటి?



తి.మొ.(8-8-6) పాశురంలో "శబ్దాది విషయముల నుండి చక్కగా దాటిపోయి; సమర్థవంతమైన ఇంద్రియములన్నింటినీ జయించి; (ఆత్మతో) ఒకటిగా చేరి, విడదీయరాని విధంగాను, అపరిచ్ఛిన్నముగాను, అవినాశముగాను ఉన్న ప్రకృతి తత్త్వాన్ని గురించి బాగా తెలుసుకుని; (దాన్ని ఆశించకుండా) ఆత్మ స్వరూపమందు వెళ్ళి(శ్రద్ధ చూపి); సుఖదుఃఖాలను సవాసనగా విడచి; ఆసక్తి నశించినట్లయితే,... ఆ రోజే, ఆ క్షణమే సంసారము నుండి మోక్షము లభిస్తుంది; అదియే కైవల్యరూప మోక్షము, పురుషార్థము" అంటూ అష్టాంగయోగము చేత ప్రకృతి కంటే వేరయిన ఆత్మతత్త్వాన్ని కష్టపడితే పొందవచ్చంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-8-7) పాశురంలో "ఆత్మానుభవమే కైవల్యమనే మోక్షము, ఆ మోక్షమే పొందదగినదని, ఆనందము కూడా అదే అనే విషయం తెలుసుకుని, (శబ్దాదులు)దేనితోనూ సంబంధం లేకుండా, (రుచి, వాసనలు) అన్నింటినీ సమూలంగా విడిచిన యెడల పొందే ఆత్మప్రాప్తియే మోక్షము, మోక్షము ద్వారా పొందదగిన సుఖము కూడా ఆ ఆత్మానుభవమే అని తెలుసుకోక.. ఏది మోక్షము? ఏది మోక్షసుఖము? అనే సందేహం కలవారు ఎప్పుడూ దుఃఖపడుతూనే ఉంటారు" అంటూ యోగము ద్వారా ఆత్మతత్త్వము పొందకుండా సందేహపడితే దుఃఖమే మిగులుతుందని, భగవదనుభవంలో ఒక భాగమయిన ఆత్మానుభవాన్నే మోక్షము అనే కేవలులను నిరసిస్తున్నారు ఆళ్వార్లు.

## PICS CREDIT

## అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు


THIRUVAIMOZHI 8-8 KANGAL

# PASURAM 8,9


## 8-8-8

8. ఎయ్‌త్తార్ ఎయ్‌త్తార్ ఎయ్‌త్తారెన్ఱు। ఇల్లత్తారుమ్ పులత్తారుమ్
మొయ్‌త్తు। ఆజ్గ అలటి ముయజ్గ। తామ్ పోగుమ్బోదు। ఉన్మత్తర్ పోల్
పిత్తేయేటి అనురాగమ్ పొழியుమ్బోదు। ఎమ్బెమ్మానోడు
ఒత్తేశెన్ఱు। అజ్గు ఉళ్ళమ్ కూడ కూ్డిర్రాగిల్। నల్ ఉఱైప్పు॥ 3755





## 8-8-9

## 8-8-2023

మనం చనిపోయేటప్పుడు మన చుట్టూ ఏం జరుగుతుంది? ఆ ఆఖరి క్షణంలో మనం ఏమి తలచుకోవాలి?
చివరగా ఏమి తలుస్తే అదే మరుజన్మగా వస్తుందా?!!!!

తి.మొ.(8-8-8) పాశురంలో "చనిపోయారు, చనిపోయారు, చనిపోయారు అంటూ ఇంట్లోవాళ్ళు, బాహ్యమైన బంధువులు చుట్టూ చేరి ఆ అవస్థ (మరణసమయము) నందు భయంకరంగా అరచి, ముసురుకొని ఉండగా, తాము (మరణించేవారు) (శరీరాన్ని వదిలి) పోయేటప్పుడు పిచ్చివారి వలె భ్రమించి, (భార్యాపుత్రాదుల యందు) అనురాగం వృద్ధి అయ్యే సమయంలో... మన స్వామియైన సర్వేశ్వరునితో సమానమై ఉంటుందని (జ్ఞానానంద స్వరూపమైన) ఆత్మను ధ్యానించి, మనసునందు అనుసంధించిన యెడల, మంచి సిద్ధి (ఆత్మప్రాప్తి) కలుగుతుంది" అంటూ ఆత్మస్వరూప జ్ఞానం కలిగినప్పటికీ ఆత్మానుభవం అనే మోక్షసిద్ధికి అంతిమస్మృతి అత్యవసరం, లేదంటే చేసినదంతా వ్యర్థమంటున్నారు ఆళ్వార్లు.

9. కూడిర్రాగిల్ నల్లుఱైప్పు। కూడా మైయ్యైకూ్డినాల్।
ఆడల్ పఱవై ఉయర్‌కొడి। ఎమ్ మాయనావదదువదువే।
వీడై ప్పణ్ణి ఒరుపరిశే। ఎదిర్వుమ్ నికழ்వుమ్ కழிవుమాయ్।
ఓడిత్తిరియుమ్ యోగిగళుమ్। ఉళరుమ్ ఇల్లైయల్లరే॥ 375

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

తి.మొ.(8-8-9) పాశురంలో "అంతిమస్మృతి కలిగితే మంచిఫలం (ఆత్మప్రాప్తి) లభిస్తుంది.. అసంభవమైనవి (కుందేటి కొమ్ము, ఆకాశపుష్పం, గొడ్రాలిబిడ్డ) సంభవించిన యెడల ఆత్మవస్తువు - (పరమాత్మను అధిరోహించిన కారణంగా ఆనందంతో) నాట్యమాడే గరుడాళ్వార్లను ధ్వజముగా కలిగిన గొప్ప ఆశ్చర్యకర చేష్టితుడైన సర్వేశ్వరుడు కావడం సంభవిస్తుంది (అంత అసాధ్యమైనది...); (కనుక ఎన్నటికీ) ఆ ఆత్మవస్తువు ఆత్మే అవుతుంది (కానీ, పరమాత్మ కానేరదు); (తమ బుద్ధికి తోచినట్లు) ఒక విధంగా (ఆత్మప్రాప్తి అనే) మోక్షాన్ని కల్పించేవారు భూత-భవిష్యత్-వర్తమాన కాలములలో (ఎప్పుడూ) ఉంటూనే ఉంటారు, తడబడుతూ తిరిగే యోగులు(భ్రాంతులు) ఉంటారు, లేకపోలేదు" అంటూ కేవలులను నిరసిస్తూ జీవ-పర బేధాన్ని తెలియచేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

PICS CREDIT
ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

**THIRUVAIMOZHI 8-8 KANGAL** **PASURAM 10,11**





8-8-10



10. ఉళరుమ్ ఇల్లై అల్లరాయ్। వుళరాయ్ ఇల్లైయాగియే।
ఉళర్ ఎమ్ ఒరువర్ అవర్వన్దు। ఎన్నుళ్ళుత్తుళ్ళే వుఱైకిన్ఱార్।
వళరుమ్ పిఱైయుమ్ తేయ్పిఱైయుమ్ పోల। అశైవుమ్ ఆక్కముమ్।
వళరుమ్ శుడరుమ్ ఇరుళుమ్ పోల్। తెరుళుమ్ మరుళుమ్ మాయ్త్తోమే॥ 3757







8-8-11








కొందరు పరమాత్మ ఉన్నాడు అంటారు;
కొందరు లేడంటారు...
ఇంతకూ ఆ స్వామి ఉన్నాడా?! లేడా?!!

పరమాత్మ ఉన్నాడు అనే ఆశ్రితులకు, లేడు అనే అనాశ్రితులకు కూడా స్వామి ఉన్నవాడే!

తి.మొ.(8-8-10) పాశురంలో "ఆశ్రితులకు లేనివాడు కాకుండా (ఎప్పుడూ) ఉన్నవాడే అయి ఉంటాడు, అనాశ్రితులకు లేనివాడే అయి ఉంటాడు; మనకు అద్వితీయుడైన స్వామియై ఉన్నాడు; అటువంటి స్వామి వచ్చి నా మనస్సులో నిత్యవాసము చేస్తున్నాడు; వృద్ధి పొందే శుక్లపక్ష చంద్రుని వలె పెరుగుదల మరియు క్షీణించే బహుళపక్ష చంద్రుని వలె తరుగుదల లేకుండా, ప్రకాశించే సూర్యుని వంటి (శబ్దాది విషయక) జ్ఞానమును మరియు అంధకారము వంటి అజ్ఞానమును నశింపచేసాడు" అంటూ తాము సాంఖ్యుల వంటి కుదృష్టుల వలె అవ్వకుండా పరమాత్మ తమ మనస్సులో వచ్చి చేరుట వల్ల తమకు స్వచ్ఛమైన జ్ఞానాన్ని ఇచ్చారు స్వామి అంటూ తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.

*11. తెరుళుమ్ మరుళుమ్ మాయ్త్తు। తన్ తిరున్దు శెమ్పొన్ కழల్ అడిక్కీழ్।
అరుళి ఇరుత్తుమ్ అమ్మానామ్। అయనామ్ శివనామ్। తిరుమాలాల్।
అరుళప్పట్ట శడకోపన్। ఓర్ ఆయిరత్తుళ్ ఇప్పత్తాల్।
అరుళి అడిక్కీழ్ ఇరుత్తుమ్। నమ్ అణ్ణల్ కరుమాణిక్కమే॥ 3758

**9-8-2023**

**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI**
**GUNTUR**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**



తి.మొ.(8-8-11) పాశురంలో "(శబ్దాది విషయక) జ్ఞానమును మరియు అజ్ఞానమును పోగొట్టి, మరి (దేవతాంతరాల వైపు) మళ్ళని విధంగా, అందమైన స్పృహణీయమైన ఆభరణయుక్తమైన శ్రీపాదపద్మముల క్రిందకు కృపతో చేర్చుకున్న స్వామియు, బ్రహ్మరుద్రులకు అంతర్యామియు అయిన శ్రియఃపతి చేత అనుగ్రహింపబడిన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన అద్వితీయమైన వేయి పాశురాలలో ఈ పది పాశురముల చేత నీలమాణిక్యము వంటి మన స్వామి కృప చేసి తన తిరువడిగళ్ళ వద్దకు చేర్చుకొనును" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




8-9
8-9


కరుమాణిక్కమలై
కరుమాణిక్కమలై




**BOMMALA NALAYIRAM**

**8-9 KARUMANIKKAMALAI**






# DASOHAM






**THIRUVAIMOZHI 8-9 KARUMANIKKAMALAI**

**AVATHARIKA PASURAM 1,2**



## 8-9 AVATHARIKA

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

ఎందుకు వైష్ణవులు అడియేన్ అంటూ శ్రీమన్నారాయణునే కొలుస్తారు?!

తి.మొ.(8-9) కరుమాణిక్కమలై అవతారిక: "గత తి.మొ.లో ఆళ్వార్లు తమ అనన్యార్హ శేషత్వాన్ని అనుసంధించిన పిదప ఈ ఆత్మ పరమాత్మకే చెందినదని మనసు పరవశించి, ప్రీతి పారవశ్యంతో నాయికాఅవస్థను పొంది, తిరుప్పులియూర్ లోని మాయప్పిరాన్ తో సంశ్లేషించి ఎడబాయగా, ఆమె చెలికత్తె చెప్పినట్లుగా అన్యాపదేశంగా నాయిక తల్లిదండ్రుల యొక్క వివాహ ప్రయత్నాలను అడ్డుతూ వారితో పరాఙ్ముఖనాయిక యొక్క అనన్యార్హ స్థితిని గురించి తెలిపారు"

తి.మొ.(8-9-1) పాశురంలో "ఓ తల్లులారా! నీలవర్ణము కల మాణిక్య పర్వతం మీద ఒక మణితటాకంలో తామరల వనం వలె ఉన్న (అవయవాలైన) దివ్య వక్షస్థలము, తిరు అధరము, తిరునేత్రములు, శ్రీహస్తము, తిరునాభి, శ్రీపాదము, ఎర్రనైన పీతాంబరము కల ఉపకారకుడు శ్రియఃపతి అయిన నా స్వామి సమృద్ధమైన జలముతో నిండిన పొలములు కల కుట్టనాడు అనే దేశములో ఉన్న తిరుప్పులియూర్ అనే దివ్యదేశంలో వేంచేసి ఉన్న దుర్లభుడైన ఆశ్చర్య చేష్టితుడు అంటూ ఆ మాయప్పిరాన్ తిరునామం తప్ప వేరుమాట (నాయిక) చెప్పదు, ఈ విషయంగా నేనేమి చేసేది!?" అంటూ మాయప్పిరాన్ యొక్క దివ్యావయవ సౌందర్యానికి ఈడుపడిన నాయిక స్థితిని ఆమె తల్లిదండ్రులకు తెలుపుతున్నారు చెలికత్తె.


తి.మొ.(8-9-2) పాశురంలో "ఓ తల్లులారా! అందమైన మేరు పర్వతం మీద సంచరిస్తూ, దట్టంగా వ్యాపించి ఉన్న తేజస్సు కల ఆదిత్యుడు వలెనూ ఇంకా అనేకమైన తేజస్సుల (నక్షత్రముల) వలెనూ ఉన్న ప్రకాశవంతమైన దీర్ఘమైన కిరీటము, హారము, పలు ఆభరణములు ధరించిన సర్వేశ్వరుడు వేంచేసి ఉన్న అందమైన పొన్నతోటలతో పరివేష్టితమైన తిరుప్పులియూర్ నే ఈమె స్తోత్రము చేస్తుంది, ఈ విషయంగా నేనేమి చేసేది!" అంటూ మాయప్పిరాన్ యొక్క దివ్యాభరణ సౌందర్యానికి లోబడిపోయిన నాయిక స్థితిని వివరిస్తున్నారు నాయిక స్నేహితురాలు.



**8-9-1**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

*1. కరుమాణిక్కమలై మేల్। మణిత్తడమ్ తామరైక్కాడుకళ్ పోల్।
తిరుమార్వు వాయ్ కణ్ కై। ఉన్ది కాల్ ఉడైయాడైకళ్ శెయ్యపిరాన్।
తిరుమాలెమ్మాన్ శెఴునీర్ వయల్। కుట్టనాట్టుత్తిరుప్పులియూర్।
అరుమాయన్ పేరన్ఱి పేచ్చిలళ్। అన్నైమీర్ ఇదఱ్కెన్ శెయ్‌గేనో॥ 3759




**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**10-8-2023**

2. అన్నైమీర్ ఇతఱ్కెన్ శెయ్‌గేన్। అణి మేరువిన్ మీదులవుమ్।
తున్నుశూఴ్ శుడర్ జ్ఞాయిఱుమ్। అన్ఱియుమ్ పల్‌శుడర్ కళుమ్‌పోల్।
మిన్ను నీళ్ ముడి ఆరమ్। పల్ కలన్తానుడై ఎమ్బెరుమాన్।
పున్నై అమ్ పొఴిల్ శూఴ్। తిరుప్పులియూర్ పుకఴుమ్ ఇవళే॥ 376

**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 8-9**
**KARUMANIKKAMALAI**

# PASURAM 3,4,5






**8-9-3**

3. పుకఴుమివళ్ నిన్తిరాప్పుగళ్। పారునీర్కడల్ తీప్పట్టు। ఎఙ్గుమ్
తికఴుమ్ ఎరియొడు శెల్వతొప్ప। శెఴుమ్ కతిరాఴిముదల్।
పుకఴుమ్ పొరుపడై ఏన్ది। పోర్ పుక్కు-శురరై ప్పొన్ఱు విత్తాన్।
తికఴు మణినెడుమాడనీడు। తిరుప్పులియూర్ వళమే॥

**11-8-2023**

ఆడపిల్లను ఇచ్చేటప్పుడు వరునిలో ఏమేమి చూడాలి? అసలైన అలంకారమేమిటి? నగలా? నాణ్యాలా?!

తి.మొ.(8-9-3) పాశురంలో "తరంగించే సముద్రానికి నిప్పు అంటుకుని అంతటా ప్రకాశవంతమైన జ్వాలలతో ప్రజ్వరిల్లుతున్న విధంగా తేజోవంతమైన స్వామి... కిరణ సమూహంతో విరాజిల్లే సుదర్శనము మొదలైన పొగడదగినవై, యుద్ధానికి సిద్ధంగా ఉన్న ఆయుధములను ధరించి, రణరంగంలో ప్రవేశించి అసురులను నశింపచేసే పరాత్పరుడు వేంచేసి ఉన్న దేదీప్యమానమైన మణులతో కూడిన ఉన్నతములైన మేడలతో స్థిరంగా ఉన్న తిరుప్పులియూర్ దివ్యక్షేత్రం యొక్క సమృద్ధిని ఈమె (పరాఙ్కుశ నాయికి) రేయింబవళ్ళు మిక్కిలి ఆదరముతో కీర్తిస్తున్నది" అంటూ పరాక్రమవంతుడైన మాయప్పిరాన్ తో సంశ్లేషించిన నాయికను గురించి చెప్తున్నారు చెలికత్తె.

తి.మొ.(8-9-4) పాశురంలో "క్షేత్రం యొక్క సమృద్ధిని తెలియచేసే తోపులతోను, చెరుకుతోటలతోను, ఎర్రధాన్యపు చేలతోను పరివేష్టితమై, నిండైన తటాకములు, చల్లని కొలనులు కల కుట్టనాడనే దేశమందున్న తిరుప్పులియూర్ దివ్యక్షేత్రంలో వేంచేసి ఉన్న స్వామి.. తన కళ్యాణగుణ సమృద్ధి ప్రసిద్ధమయ్యేలా ముల్లోకములను (ప్రళయసమయమందు) ఆరగించి, (తదనంతరం) బయల్పరచిన దేవాదిదేవుని తిరునామములను నిత్యము అనుసంధించడము తప్ప (నామసంకీర్తన అనే) ఆభరణములతో అలంకృతయైన ఈమె ఇప్పుడిక వేరు మాట మాట్లాడదు" అంటూ మాయప్పిరాన్ యొక్క ఆపత్సఖత్వానికి ఈడుపడిన నాయికస్థితిని వివరిస్తున్నారు ఆమె స్నేహితురాలు.






**8-9-4**




## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

తి.మొ.(8-9-5) పాశురంలో "ధరింపదగిన ఆభరణముల యొక్క అందము, వస్త్రధారణ, నిత్యనూతనమైన కాంతి స్థిరంగా ఉన్న ఈమెను గురించి తలచిన యెడల ఈమె స్వభావం (స్వామితో కూడినందువలన కలిగిన అందం) చెప్పనలవి కానిది.. నీటియందు విశాలంగా తామర వికసించే చల్లనైన తిరుప్పులియూర్ దివ్యక్షేత్రమునకు ప్రధానుడు, ముల్లోకాలను ఏలే సర్వేశ్వరుని యొక్క దివ్యానుగ్రహములో ఈమె మునిగినది" అంటూ మాయప్పిరాన్ యొక్క ఐశ్వర్య సమృద్ధిని తెలుపుతున్నారు పరాఙ్కుశనాయిక యొక్క సఖి.

4. ఊర్ వళమ్ కిళర్ శోలైయుమ్। కరుమ్బుమ్ పెరుమ్శెన్నెలుమ్శూఴ్న్దు।
ఏర్ వళమ్ కిళర్ తణ్పణై। కుట్టనాట్టుత్తిరుప్పులియూర్।
శీర్ వళమ్ కిళర్ మూవులకుణ్డుమిఴ్। తేవపిరాన్।
పేర్ వళమ్ కిళర్న్దన్ఱి పేచ్చిలళ్। ఇన్ఱిప్పునై ఇఴైయే॥ 376

**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**






**8-9-5**







5. పునై ఇఴైగళ్ అణివుమ్। ఆడైయుడైయుమ్ పుతుక్కణిప్పుమ్।
నినైయుమ్ నీర్మైయదన్ఱు। ఇవట్కిదు నిన్ఱు నినైక్కప్పుక్కాల్।
శునైయినుళ్ తడమ్ తామరై మలరుమ్। తణ్ తిరుప్పులియూర్।
మునైవన్ మూవులగాళి। అప్పన్ తిరువరుళ్ మూఴ్గినళే॥ 37

**THIRUVAIMOZHI 8-9**
**KARUMANIKKAMALAI**

# PASURAM 6, 7, 8








## 8-9-6

6. తిరు అరుళ్ మూழ்గివైగలుమ్। శెழுనీర్ నిఅ క్కణ్ణపిరాన్।
తిరు అరుళ్ గళుమ్ శేర్న్దమైక్కు। అడైయాళమ్ తిరున్దవుళ।
తిరు అరుళ్ అరుళాల్। అవన్ శెన్ఱు శేర్ తణ్ తిరుప్పులియూర్।
తిరు అరుళ్ కముకు ఒణ్పழத్తదు। మెల్ ఇయల్ శెవ్విదழ్। 3764

కలతే చెందని పరమపదము నుండి కలతలతో నిండిన ఈ భూమి మీదకు ఎందుకు వచ్చాడు పరమాత్మ?!

తి.మొ.(8-9-6) పాశురంలో "నిండైన నీటితో ఉండే సముద్రవర్ణము వంటి కాంతి కల ఉపకారకుడైన శ్రీకృష్ణపరమాత్మ యొక్క దివ్యానుగ్రహమందు ప్రతిదినము మునిగిన నాయికలో ఆ అనుగ్రహములను పొందినదానికి గుర్తు స్పష్టంగా కనిపిస్తుంది... (ఆ చిహ్నము ఏమిటంటే) తన దివ్యమైన (నిర్హేతుక) కృప చేత అందరినీ అనుగ్రహించాలని (ఔదార్యంతో) ఆ వైకుణ్ఠనాథుడు (పరమపదము నుండి) వెళ్ళి, వేంచేసి ఉన్న చల్లనైన తిరుప్పులియూర్ లో (మాయప్పిరాన్) అనుగ్రహంతో (పెరిగిన) పోకచెట్ల యొక్క అందమైన పండు వలె ఉన్న మృదువైన స్వభావము కల పరాఙ్కుశ నాయిక యొక్క ఎర్రనైన అధరమే" స్వామి ఔదార్యానికి నాయిక వశపడి పోయిందనుటకు చిహ్నము అంటున్నారు ఆమె సఖురాలు.
తి.మొ.(8-9-7) పాశురంలో "మృదువైన ఆకులు అందము కలిగి (తనను తానే అర్పించుకునే) ఉదారమైన (తమలపాకు) తీగ చుట్టుకొనగా, పెరుగుతున్న మొదలు కల పోకచెట్లతో చేరిన దట్టమైన ఆకులు మట్టలు కల అరటిచెట్లు (కలిగి ఉన్నది ఈ క్షేత్రం)..., అవి వేసిన అరటిపండ్ల గెల యొక్క.. అంతటా వ్యాపించే పరిమళమును తీసుకుని... దట్టమైన ఆకులు కల కొబ్బరి చెట్ల నడుమ తిరుగుతూ ఉండే గాలితో చల్లనైన తిరుప్పులియూర్ లో దివ్యమైన సంపద కల శ్రీకృష్ణపరమాత్మ యొక్క శ్రీపాదపద్మములను విధేయురాలైన ఈమె పొందినది" అంటూ మాయప్పిరాన్ యొక్క ప్రణయిత్వ గుణమును చూసి తిరుప్పులియూర్ లో చెట్లు కూడా ఆ గుణాన్ని అలవరచుకున్న విధమును వర్ణిస్తున్నారు నాయిక చెలికత్తె.






**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

తి.మొ.(8-9-8) పాశురంలో "ఓ తల్లులారా! మీకు ఏమని చెప్పేది?! గొప్ప సంపద కల సంస్కృత భాష(పురాణాదుల)కు, వేదములకు చక్కగా అర్థమును చెప్పగల శ్రీవైష్ణవుల యొక్క యాగములలో సమర్పింపబడిన హవిస్సుల కారణంగా బయల్పడిన దివ్యమైన ధూపము వెళ్ళి స్థిరమైన ఆకాశమందున్న దేవతల లోకములను కప్పి వేస్తున్నది. అటువంటి చల్లని తిరుప్పులియూర్ లో ఫణములతో కూడిన ఆదిశేషుని పర్యంకంగా కల శేషశాయి యొక్క తిరునామములను తప్ప ఈ బాలిక వేరుమాటను చెప్పదు" అంటూ మాయప్పిరాన్ యొక్క ఆచార వ్యవహారాల పట్ల సందేహిస్తున్న నాయిక తల్లికి, తిరుప్పులియూర్ లో ఉండే వైష్ణవోత్తముల ఆచారమును ఉదహరిస్తూ వారి అనుమానాన్ని నివృత్తి చేస్తున్నారు నాయిక స్నేహితురాలు.

## 8-9-7



# 12-8-2023

7. మెల్ ఇలైచ్చెల్వ వణ్ కొడిప్పుల్గ। వీఙ్గు ఇళమ్ తాళ్ కముకిన్।
మల్ ఇలైమడల్ వాழை। ఈన్కనిశూழ్న్దు మణమ్ కమழ்న్దు।
పుల్ ఇలై తెఙ్గిన్ ఊడు। కాలులవుమ్ తణ్ తిరుప్పులియూర్।
మల్లలమ్ శెల్వ క్కణ్ణన్‌తాళ్ అడైన్దాళ్। ఇమ్మడవరలే॥ 3

**PIC'S CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**







## 8-9-8

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**






8. మడవరలన్నై మీర్కట్కు। ఎన్ శొల్లిచ్చొల్లుగేన్। మల్లశెల్వ
వడమొழி మఱైవాణర్। వేళ్వియుళ్ నెయ్ అழల్ వాన్పుగైపోయ్।
తిడ విశుమ్బిలమరర్ నాట్టై। మఱైక్కుమ్। తణ్ తిరుప్పులియూర్।
పడ అరవణైయాన్ తన్ నామమల్లాల్। పరవాళివళే॥ 376

**THIRUVAIMOZHI 8-9**
**KARUMANIKKAMALAI**

# PASURAM 9,10,11






**8-9-9**




**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

శ్రీమన్నారాయణునికి మాత్రమే ఉండే ఒక అసాధారణ చిహ్నము(గుర్తు
ఏమిటి?
ఎంత తెలిసినా ఆచరించకపోతే వ్యర్థము!
అలాగే, ఎంత ఆచరణ ఉన్నా జ్ఞానం లేకపోతే వృధాయే!!

తి.మొ.(8-9-9) పాశురంలో "చల్లని నీటి వంటి వర్ణము కల శ్రీకృష్ణపరమాత్మ వేంచేసిన దివ్యక్షేత్రంలో అంతటా వ్యాపించి ఉండేలా స్వరప్రధానమైన (సామ)వేదమును పఠిస్తున్న వేదపండితుల ధ్వని సముద్రము కంటే అధికంగా ఘోషిస్తున్నది; మొసళ్ళతో నిండిన ప్రతి తటాకములోను తామరపువ్వుల సమూహములు మఙ్గళదీపముల వలె వికసిస్తున్నాయి; భూసారము కల పొలములచే చుట్టబడిన తిరుప్పులియూర్ దివ్యక్షేత్రం యొక్క కీర్తిని తప్ప రేయింబవళ్ళు వేరొకదానిని ఈమె చెప్పదు" అంటూ తిరుప్పులియూర్ దివ్యక్షేత్రంలోని వేదపండితుల జ్ఞానాన్ని గురించి చెప్పడం ద్వారా మాయప్పిరాన్ యొక్క వేదార్థతత్త్వజ్ఞానమునకు ఏ కొరతా లేదంటున్నారు సఖి.
తి.మొ.(8-9-10) పాశురంలో "పర్వతముల వంటి గొప్ప మణిమయ నిర్మితమైన అందమైన భవన సమూహములు నిండి ఉన్న, దక్షిణదిక్కుక అలంకారమై ఉన్న కుట్టనాడు దేశమందలి తిరుప్పులియూర్ దివ్యక్షేత్రం వేంచేసిన మాయప్పిరాన్ యొక్క దివ్యానుగ్రహమునే ఈమె పొందినది, కానియెడల ఈమె వద్ద అందమైన చల్లని తులసి పరిమళించుటకు వేరొ ఉపాయమే లేదు" అంటూ సర్వేశ్వరునికే చెందిన ఒక అసాధారణ లక్షణమైన తులసి పరిమళం నాయిక వద్ద రావడానికి కారణం ఆమె స్వామికి వశపడడమే అంటున్నారు చెలికత్తె.

9. పరవాళివల్ నిన్ఱు ఇరాప్పగల్। పని నీర్ నిఅ క్కణ్ణపిరాన్।
❶విరవార్ ఇశై మఱై వేదియరొలి। వేలైయిల్ నిన్ఱు ఒలిప్ప।
కరవార్ తడన్దొఱుమ్ తామరైక్కయమ్। తీవికైనిన్ఱు అలరుమ్।
పురవార్ కழనిగళ్ శూழ్। తిరుప్పులియూర్ పుగழన్ఱి మఱ్ఱే॥3767





**14-8-2023**

తి.మొ.(8-9-11) పాశురంలో "ముల్లోకములకు తగిన స్వామియైన శ్రియఃపతి యొక్క కైంకర్యమును పొందిన దాసుల దాసుల దాసులకు దాసులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన తగిన శ్రీసూక్తులు కల ద్రవిడ పాశురాలైన వేయింటిలో ఈ పది పాశురములను అభ్యసించినవారు సర్వేశ్వరునికి కైంకర్యం చేసే గొప్పభాగ్యాన్ని పొందుతారు" అంటూ ఫలశ్రుతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**8-9-10**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**




**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

10. అన్ఱి మఱ్ఱోరుపాయమెన్। ఇవళ్ అమ్తణ్ తుழాయ్క్కమழ్దల్।
కున్ఱ మా మణిమాడ మాళిగై। క్కోల కుழాఙ్గళ్ మల్గి।
తెన్ది శైత్తిలదమ్పురై। క్కుట్టనాట్టుత్తిరుప్పులియూర్।
నిన్ఱ మాయప్పిరాన్ తిరువరులామ్। ఇవళ్ నేర్ పట్టదే॥


**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**








**Mayapiraan**





**8-9-11**




*11. నేర్ పట్ట నిఱై మూవులగుక్కుమ్। నాయకన్ తన్ అడిమై।
నేర్పట్ట తొణ్డర్ తొణ్డర్ తొణ్డర్। తొణ్డన్ శఠకోపన్। శొల్
నేర్పట్ట తమిழ్ మాలై। ఆయిరత్తుళ్ ❷ ఇవైపత్తుమ్।
నేర్ పట్టారవర్। నేర్ పట్టార్। నెడుమాఱ్కడిమై శెయ్యవే॥ 3



యతిరాజనాథవల్లి గోష్ఠి
8-10
నెడుమాఱ్కడిమై
8-10
నెడుమాఱ్కడిమై



# BOMMALA NALAYIRAM



## 8-10 NEDUMARKADIMAI









# DASOHAM

తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం



**PICS CREDIT
ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR**

# THIRUVAIMOZHI 8-10
# NEDUMARKADIMAI



# AVATHARIKA PASURAM 1,





"గజేంద్రమోక్షం" ఘట్టంలో ముందుగా మోక్షం వచ్చింది ఎవరికి? ఎందుకు?! త్రైలోక్య ఐశ్వర్యము దీనిముందు పనికి రాదు! దేని ముందు?!!

తి.మొ.(8-10) నెడుమాఱ్కడిమై అవతారిక: "ఈ తి.మొ.లో ఐశ్వర్య, కైవల్య, భగవల్లాభాలనే పురుషార్థాలన్నింటి కన్నా భాగవత శేషత్వమే మేలైనదని ప్రతిపాదిస్తున్నారు ఆళ్వార్లు"
తి.మొ.(8-10-1) పాశురంలో "ఆశ్రితులయందు, అత్యంత వ్యామోహం కల సర్వేశ్వరునికి కైంకర్యం చేసేవాని వలె ఆ స్వామిని వంచనతో తలచినా చాలు, (నాకు తెలియకుండానే) అప్రతిహతములైన దుఃఖజనకములైన అజ్ఞానాది దోషములు అన్నీ పోగొట్టే ఆయన చాతుర్యాన్ని ధ్యానించిన యెడల... అయ్యో! కూ్రరపాపములు కల నేను ఆ పరమాత్మ దాసుల యొక్క శ్రీపాదములనే పొందవలసినది తప్ప, విశాలమైన ముల్లోకములనూ పొందినా ప్రయోజనమేమున్నది!?" అంటూ లోకులు కోరుకునే నశ్వరమైన ఐశ్వర్యమనే పురుషార్థం కంటే భాగవత శేషత్వమే మిన్న అంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-10-2) పాశురంలో "వర్షాకాల మేఘము వంటి (ఆహ్లాదకరమైన, శ్రమహరమైన) దివ్యతిరుమేని కల స్వామి యొక్క... పుష్పములు వీరకంకణములు కల శ్రీపాదముల క్రింద... అనన్యప్రయోజనమైన కైంకర్యంలో శ్రేష్ఠులైన వారి (భాగవతోత్తముల) తిరువడిగళ్ళకు నమస్కరించి, పాపాత్ముడనైన నేను ఈ లోకమందే పురుషార్థముగా పొందిన సుఖానికి..
విశాలమైన ముల్లోకములను పొందినా, (సంసారాన్ని దాటి) పోయి తనను తానే అనుభవించిననూ (కైవల్యం లభించినా),... సమమగునా!?" అంటూ ఐశ్వర్యంతో పాటు ఆత్మానుభవం కలిపి ఇచ్చినా, భాగవత శేషత్వమనే పురుషార్థంతో సాటి కాదంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.


# 17-8-2023

*1. నెడుమాఱ్కడిమై శెయ్ వేన్ పోల్। అవనైక్కరుద వఞ్జిత్తు।
తడుమాఱ్ఱఱ్ఱ తీక్కదిగళ్। ముఱ్ఱుమ్ తవిర్న్ద శదిర్ నినైన్దాల్।
కొడుమావినైయేన్। అవనడియార్ అడియే కూడుమిదు వల్లాల్।
విడుమాఱెన్బతెన్ అన్దో। వియన్ మూవులకు పెఱినుమే॥ 3770

2. వియన్ మూవులగు పెఱినుమ్ పోయ్। త్తానేతానే యానాలుమ్।
పుయల్ మేకమ్బోల్ తిరుమేని అమ్మాన్। పునైపూమ్ కழల్ అడిక్కీழ్ ।
శయమే అడిమై తలైనిన్ఱార్। తిరుత్తాళ్ వణఙ్గి। ఇమ్మైయే
పయనే ఇన్బమ్ యాన్ పెఱ్ఱదు। ఉఱుమో పావియేనుక్కే॥ 3771







# 8-10-1













తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం

# 8-10-2

**ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR**



**PIC'S CREDIT
ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 8-10**
**NEDUMARKADIMAI**

# PASURAM 3,4,5

## 8-10-3









**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

3. ఉఱుమో పావియేనుక్కు। ఇవ్వులగమూన్రుమ్ ఉడన్‌నిఱైయ।
శిరుమామేని నిమిర్‌త్త। ఎన్ శెన్దామరైక్కణ్ తిరుక్కుఱళన్।
నఱు మా విరై నాణ్మలర్ అడిక్కీழ்। పుగుదల్ వన్ఱి అవనడియార్।
శిఱు మా మనిశరాయ్ ఎన్నై ఆణ్డార్। ఇఙ్గేతిరియవే॥ 377

తిరువాయ్ మొழி ఎందుకోసం సేవించాలి? భగవత్-భాగవత-ఆచార్య కైంకర్యం అనే (వరుస) ఎందుకు అంటారు?
భగవత్ కైంకర్యం కన్నా భాగవత కైంకర్యం గొప్పదా?!
పరమపదంలోని నిత్యమాన భగవత్ కైంకర్యం కన్నా ఏది గొప్పది?!!

తి.మొ.(8-10-3) పాశురంలో "ఆ త్రివిక్రమ స్వామికి దాసులు... రూపమందు చిన్నవార్లై, ప్రభావమందు గొప్పవార్లై మనుష్యులుగా జన్మించి నన్నేలువార్లై ఇక్కడే (ఈ లోకమందే) సంచరించుచుండగా వారిని కాక, ఈ ముల్లోకాలు ఒక్కసారే ఆక్రమించేలా చిన్నది మరియు శ్లాఘ్యమైనది అయిన తన దివ్యతిరుమేనిని పెంచిన, ఎర్రని తామరలను పోలిన తిరునేత్రములు కల, నాకు భోగ్యమైన శ్రీ వామనమూర్తి యొక్క మిక్కిలి పరిమళ భరితమైన దివ్యమైన సద్యోవికసిత పుష్ప సదృశమైన శ్రీపాదముల క్రింద అమరిఉండుట పాపాత్ముడనైన నాకు తగునా!?" అంటూ భగవల్లాభం కూడా ఈలోకమందే ఉండి శ్రీవైష్ణవులకు కైంకర్యం చేయడానికి సాటి కాదంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## 8-10-4










**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


4. ఇఙ్గే తిరిన్దేఱ్కు ఇழுక్కుఱ్ఱేన్। ఇరు మా నిలమ్ మున్ ఉణ్డు ఉమిழ்న్ద।
శెమ్ కోలత్త పవళవాయ్। శెమ్దామరైక్కణ్ ఎన్ అమ్మాన్।
పొఙ్గు ఏழ் పుకழ்గళ్ వాయవాయ్। పులన్కొళ్ వడివు ఎన్మనత్తదాయ్।
అఙ్గు ఏ మలర్‌గళ్ కైయవాయ్। వழிపట్టోడ అరుళిలే॥ 3773


తి.మొ.(8-10-4) పాశురంలో "గొప్ప విశాలమైన భూమిని మునుపు (ప్రళయ సమయమందు) ఆరగించి, (తదనంతరం సృష్టి సమయమందు) బయల్పరిచినవాడు, ఎర్రని అందమైన పగడము వంటి అధరము, ఎర్రతామరల వంటి తిరునేత్రములు కల నా స్వామి యొక్క మిక్కిలి వర్థిల్లుచున్న కళ్యాణగుణములు నా నోటిలోనూ, ఇంద్రియాలను ఆకర్షించే తన దివ్యతిరుమేనును నా హృదయమందునూ, ఆ పరమాత్మకు తగిన పుష్పములు నా చేతిలోనూ ఉండునట్లు సన్మార్గమందు ప్రవర్తించే విధంగా నన్ను అనుగ్రహించిన యెడల (వైష్ణవోత్తములుండే) ఈ లోకంలో సంచరించే నాకు లోటేమిటి?" అంటూ శ్రీవైష్ణవులకు ఇష్టమైన భగవత్ కైంకర్యం మనోవాక్కాయములచే, ఇక్కడే సిద్ధిస్తే, ఈ లోకమందుండడమే తాము కోరుకునే పురుషార్థమంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-10-5) పాశురంలో "మంచి మార్గమందు స్థిరంగా నడిచేలా (నేను అనుగ్రహాన్ని పొంది, ఆశ్చర్యభూతుడైన శ్రియఃపతి యొక్క దివ్య శ్రీచరణారవిందముల క్రింద సుడులు తిరిగే విధంగా పరిపూర్ణమైన దివ్యతేజస్సుతో అలరారుతుండే కాంతివంతమైన పరమపదమందు ఆనందాన్ని పొందినప్పటికీ...., నీచస్థితిలో వర్తించే మానవ శరీరమందు జన్మించి, తనయొక్క కళ్యాణగుణములను నేను అభ్యసించి, శబ్దస్వరూపమై ప్రవహించుచున్న తిరువాయ్ మొழி అనే అమృతమును అనుభవిస్తూ ఉండడానికి సాటియగునా?!" అంటూ భాగవతోత్తములకు ప్రీతి కలిగేలా తి.మొ.ని సేవిస్తే, పరమపదప్రాప్తి కూడా దానికి సాటి కాదంటున్నారు శ్రీమత్ శఠకోపమునీన్ద్రులు.

**17-8-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**









## 8-10-5






**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

5. వழிపట్టోడ అరుళ్ పెఱ్ఱు। మాయన్ కోలమలర్ అడిక్కీழ்।
శుழிపట్టోడుమ్ శుడర్ శోదివెళ్ళత్తు। ఇన్బుఱ్ఱిరున్దాలుమ్।
ఇழிపట్టోడుమ్ ఉడలినిల్ పిఱన్దు। తన్ శీర్ యాన్‌కఱ్ఱు।
మొழிపట్టోడుమ్ కవి అముదమ్। నుకర్చ్చి ఉఱుమో ముழுదుమే॥3774





కృష్ణుడు మరియు కువలయాపీడ






8-10-6

6. నుకర్చ్చి ఉఱుమో మూవులకిన్, వీడు పేఱు తన్ కేళ్ళిర్,
పుగర్ శెమ్ ముకత్త కళిఱట్ట, పొన్ ఆళ్ళి కై ఎన్ అమ్మాన్,
నిగర్ శెమ్ పణ్గి ఎరి విళ్ళిగళ్, నీణ్ణ అశురర్ ఉయిరెల్లామ్,
తగర్త్తు ఉణ్ణుళ్ళలుమ్ పుళ్ పాగన్, పెరియ తని మాప్పుగళ్ళే॥ 3775







8-6-7

28-8-2023





**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

7. తని మాప్పుగళ్ ఎజ్ఞాన్ఱుమ్, నిఱ్కుమ్పడియా త్తాన్ తోన్ఱి,
ముని మాప్పిరమ ముదల్విత్తాయ్, ఉలగమూన్ఱుమ్ ముళైప్పిత్త,
తని మాత్తెయ్వ తళిర్ అడిక్కీళ్, పుకుదల్ అన్ఱి అవనడియార్,
నని మాక్కలవియిన్బమే, నాళుమ్ వాయ్క్క నఙ్గట్కే॥

ముల్లోకాలను సృష్టించిన సర్వేశ్వరుని ఆనందం కంటే గొప్పది!!!
ఏమిటది?!!
భాగవతగోష్ఠి ఎందుకు కావాలి?
ఎందుకు భగవద్గుణానుభవం భాగవతులతో కలసి చెయ్యాలి?

తి.మొ.(8-10-6) పాశురంలో "తనకు సాటిలేని బలం, ఎర్రని ముఖము కల కువలయాపీడము అనే ఏనుగును సంహరించినవాడు, అందమైన సుదర్శన చక్రమును తన శ్రీహస్తమందు ధరించిన నా స్వామి.. (రాక్షసజాతికి) తగిన ఎర్రని కేశములు, మండుతున్న నేత్రములు, పెద్ద శరీరాలు కల అసురుల ప్రాణాలన్నింటినీ పీడించి, చంపి, సంచరించుచున్న గరుడాళ్వార్లను నడిపించువాడు అయిన పరాత్పరుని యొక్క అపరిచ్ఛిన్నమైన, అద్వితీయమైన, శ్లాఘ్యమైన కళ్యాణగుణములను (తిరువాయ్ మొళ్ళిని) అనుభవించుటకు... ముల్లోకములను సృష్టించిన స్వామియొక్క సర్వేశ్వరత్వము సాటియగునా!?" అంటూ జగత్కారణుడైన స్వామి యొక్క నిరతిశయ ఆనందం కంటే భాగవత ముఖోల్లాస కారణమైన తి.మొ. పాడిన అనుభవమే గొప్పదంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-10-7) పాశురంలో "నిరుపమానమైన, కొనియాడతగిన కీర్తి సదా నిలిచేలా తాను అవతరించి.. సంకల్పమాత్రంగా పరబ్రహ్మరూపిగా త్రివిధ(ఉపాదాన-నిమిత్త-సహకారి) కారణములు తానే అయ్యి ముల్లోకములను సృజించిన అద్వితీయమైన పరాత్పరుని యొక్క చిగురు వంటి శ్రీపాదముల క్రింద చేరుట కాక, ఆ సర్వేశ్వరునికి దాసులైన భాగవతోత్తముల యొక్క మిక్కిలి భోగ్యమైన సంశ్లేషసుఖమే ప్రతిదినము (కాలతత్త్వమున్నంత వరకు) మనకు లభించాలి" అంటూ ఉద్ఘాటిస్తున్నారు ఆళ్వార్లు.

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI 8-10
NEDUMARKADIMAI

# PASURAM 8









8-10-8

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

8. నాళుమ్ వాయ్క్క నజ్ఞట్కు। నళిర్నీర్ క్కడలై ప్పడైత్తు। తన్
తాళుమ్ తోళుమ్ ముడికళుమ్। శమనిలాద పలపరప్పి।
నీళుమ్ పడర్ పూమ్ కఱ్పకక్కావుమ్। నిఱై పల్ నాయిఱ్ఱిన్।
కోళుముడైయ మణిమలై పోల్। కిడన్దాన్ తమర్కళ్ కూట్టమే॥ 3777

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


28-8-2023

తి.మొ.(8-10-8) పాశురంలో "చల్లని నీరు కల సముద్రమును సృష్టించి, తనయొక్క సాటిలేని శ్రీపాదములను భుజములను శిరస్సులను అనేకములుగా అంతటా వ్యాపింప చేసి, పెరిగి విస్తరించిన పూలతో నిండిన కల్పవక్షపు తోటల వలెను, ప్రకాశవంతమైన పలు సూర్యుల వలెను, తేజోవంతమైన మాణిక్య పర్వతము వలెను పవళించిన శేషశాయి యొక్క దాసుల సమూహము (భాగవతగోష్ఠి దర్శనము) మనకు ప్రతిదినము లభించాలి" అంటూ క్షీరాబ్దినాధుని శయన సౌందర్యానికి వశపడిన భాగవతగోష్ఠిని నిత్యమూ దర్శించాలని ఆశపడుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 8-10**
**NEDUMARKADIMAI**

# PASURAM 9,10






**8-10-9**

## 29-8-2023








9. తమర్‌గళ్ కూట్ట వల్ విన్నైయై। నాశమ్ శెయ్యుమ్ [1] శదిర్‌మూర్తి।
అమర్‌కొళ్ ఆழி శఙ్గువాళ్। విల్ తణ్డు అది పల్ పడైయన్।
కుమరన్ కోల ఐఙ్గణై వేళ్‌తాదై। కోదిల్ అడియార్ తమ్।
తమర్ గళ్ తమర్ గళ్ తమర్‌గళామ్। శదిరే వాయ్‌క్క తమియేఱ్కే॥ 3778






**8-10-10**



**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**








10. వాయ్‌క్క తమియేఱ్కు ఊழிతో ఱూழி। ఊழி మాకాయామ్
పూక్కొళ్ మేని నాన్గుతోళ్। పొన్ ఆழி కై ఎన్నమ్మాన్।
నీక్కమిల్లా అడియార్ తమ్। అడియారడియారడియార్ ఎమ్
కోక్కళ్। అవర్‌క్కే కుడికళాయ్ శెల్లుమ్। నల్లకోట్పాడే॥ 377

లక్ష్మణ, భరత, శత్రఘ్నులకు ఉన్న వ్యత్యాసమేమిటి?
ఆధ్యాత్మిక ప్రయాణం చేసేటప్పుడు గృహస్థాశ్రమములో
సుఖముంటుందా? అదెలా?!!


తి.మొ.(8-10-9) పాశురంలో "భాగవత గోష్ఠికి సంభవించే కూౄరవిరోధములను (పాపములను) నశింప చేయుచున్న చతుర్విధములుగా (వాసుదేవ, సంకర్షణ, అనిరుద్ధ, ప్రద్యుమ్నులుగా) అవతరించినవాడు, యుద్ధోన్ముఖమైన సుదర్శనము పాఞ్చజన్యము నందకము శార్ఙ్గము కౌమోదకీ మొదలైన అనేక ఆయుధములను ధరించినవాడు, నిత్య యౌవనవంతుడు, పంచబాణములు కల అందగాడైన మన్మధునికి తండ్రి అయిన సర్వేశ్వరునికి చెందిన దోషరహితమైన దాసులకు దాసదాసులైన వారికి దాసులు కావడమనే పురుషార్థము (ఈ సంసారమందు) ఒంటరినైన నాకు కలుగవలెను" అంటూ తదీయ శేషత్వము యొక్క చివరి హద్దు కోరుకుంటున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(8-10-10) పాశురంలో "దివ్యమైన అతసీపుష్ప సదృశ శ్యామల వర్ణము కల దివ్యతిరుమేనితోను, చతుర్భుజములతోను, అందమైన సుదర్శనము ధరించిన శ్రీహస్తముతోను ఉన్న నా స్వామిని వీడని భాగవతులకు దాసదాసుల యొక్క దాసులు మనకు స్వాములు, వారికే దాసులమై ఉండే మంచి పురుషార్థము అద్వితీయుడనైన నాకు ప్రతి కల్పమందును ఎల్లప్పుడూ కలుగుగాక" అంటూ నిత్య భాగవతశేషత్వాన్ని ప్రార్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI 8-10
NEDUMARKADIMAI

# PASURAM 11










8-10-11











*11. నల్లకోట్పాట్టులగఙ్గళ్ మూన్రినుళ్ళుమ్ తాన్ నిఱైన్ద,
అల్లిక్కమలక్కణ్ణనై అమ్తణ్ కురుకూర్ చ్చడకోపన్,
శొల్లప్పట్ట ఆయిరత్తుళ్ ఇవైయుమ్ పత్తుమ్ వల్లార్ గళ్,
నల్లపదత్తాల్ మనై వాழ్వర్ కొణ్డ పెణ్డిర్ మక్కళే॥

తి.మొ.(8-10-11) పాశురంలో "మంచి వ్యవస్థ (భాగవత శేషత్వ జ్ఞానం) కల ముల్లోకములలోనూ తాను నిండి ఉన్నవాడు, సద్యోవికసిత పద్మముల వంటి తిరునేత్రములు కల పుణ్డరీకాక్షుని విషయమై అందమైన చల్లని తిరుకురుకాపురిలోని శ్రీమత్ శఠకోపమునీన్ద్రులు సాయించిన వేయి పాశురాలలో ఈ పది పాశురాలు సేవించినవారు మంచి మార్గము (తదీయశేషత్వం) చేత గృహస్థాశ్రమమునందు ఉంటూనే భార్యాబిడ్డలతో సపరివారముగా సుఖమును పొందుతారు" అంటూ ఫలశృతిని కృప చేసి ఈ (పత్తు)శతకమును ముగించారు స్వామి నమ్మాళ్వార్లు.




తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం

29-8-2023

అడియేన్ నంబూరు
శిరీష రామానుజ దాసి
గుంటూరు

